# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 46 | ఆదివారం 16-02-2025 | పేజీలు : 12 | వెల-6


## ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం

**విజయవాడలో యుఫోరియా మ్యూజికల్ నైట్**

**ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**హాజరైన పవన్ కల్యాణ్**

**టికెట్ కొనకుండా వచ్చినందుకు గిల్టీగా ఉందని వెల్లడి**

**వేదికపైనే భారీ విరాళం ప్రకటించిన వైనం**

2లో



విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వహించిన భారీ మ్యూజికల్ నైట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించారు. ఈవెంట్ లో ఆయన ప్రసంగించారు.

## మహిళల జోలికొస్తే మరణదండనే!

**డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా తీవ్ర హెచ్చరిక**

**అన్నమయ్య, గుంటూరు, పల్నాడు జిల్లాల ఘటనలపై సీరియస్**

**కృత్రిమ మేధ సాయంతో ఎక్కడికక్కడ నిఘా**

**సైకో రోమియోల కట్టడికి స్పష్టమైన ఆదేశాలు**

2లో



రాష్ట్రంలో మహిళల జోలికి ఎవరొచ్చినా, అబలలపై అఘాయిత్యాలకు పాల్పడినా మరణశిక్ష నుంచి తప్పించుకోలేరని డీజీపీ హరీషకుమార్ గుప్తా హెచ్చరించారు. ఇటీవల అన్నమయ్య, గుంటూరు, పల్నాడు సహా పలు జిల్లాల్లో మహిళలపై జరిగిన దాడులను రాష్ట్ర పోలీసుశాఖ సీరియ్‌సగా తీసుకుంది. ఈ దాడులకు పాల్పడినవారిని అరెస్టు చేసి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా వీలైనంత త్వరగా మరణశిక్ష పడేలా పకడ్బంధీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, పోలీసు కమిషనర్లు, న్యాయనిపుణులతో

## బర్డ్ ఫ్లూ టెన్షన్






2లో

రాష్ట్రంలో ఇప్పుడు బర్డ్ ఫ్లూ టెన్షన్ పెడుతోంది. ఫ్లూ బారినపడి అనేకచోట్ల పెద్దఎత్తున కోళ్లు మ ృతిచెందుతున్నాయి. ఇటువంటి తరుణంలో కోడిమాంసం, గుడ్లు తినొచ్చా?, తినకూడదా?...అనే అను మానాలు జనంలో వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పలువురు వైద్యులతో మాట్లాడి అందిస్తున్న ప్రత్యేక కథనం....బర్డ్ ఫ్లూ అనేది కోళ్లకు, వాటి ద్వారా మనుషులకు వస్తుంది. దీన్ని ఏవియన్ ఇన్‌ఫ్లూయెంజా అని పేర్కొంటారు. దీనిని తొలిసారి 2006లో భారత్‌లో గుర్తించారు.అప్పటి నుంచి అడపాదడపా ఏదో ఒక రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వ్యాప్తిచెందిందనే వార్తలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఉమ్మడి పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో వేలాది కోళ్లు చనిపోయాయి. అయితే, బర్డ్ ఫ్లూ గురించి అంత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు అంటున్నారు. బర్డ్ ఫ్లూ వెలుగుచూసిన ప్రాంతం నుంచి పది కిలోమీటర్లు మేర మాత్రమే వేగంగా వ్యాప్తి చెందుతుంది.

**చికెన్, గుడ్లు వినియోగంపై అనుమానాలు**

**ఆందోళన అవసరం లేదంటున్న వైద్యులు**

**బాగా ఉడికించిన తరువాత మాత్రమే తీసుకోవాలని సూచన**

**ఆమ్లెట్లు, సగం ఉడికిన గుడ్లు, గ్రిల్డ్ చికెన్, ఉడికీ, ఉడకని చికెన్‌కు దూరంగా ఉంటే మంచిది**

**బర్డ్ నుంచి మనిషికి ఫ్లూ సోకే అవకాశం చాలా తక్కువ**

**అయినా తగిన జాగ్రత్తలు తీసుకోవడం మేలు**

## కుంభమేళాలో అగ్ని ప్రమాదం...



**దగ్ధమైన దుప్పట్లు, ఆహార సామాగ్రి**

**ఎవరికీ ఏమీ కాలేదని అధికారులు వెల్లడి**

**సెక్టార్ 19లోని క్యాంపులో సాయంత్రం అగ్ని ప్రమాదం**

## రంగ రంగా!

**వంశీ ముఖ్య అనుచరుడు**

**మోహనరంగారావే కిడ్నాప్ కేసులో కీలక నిందితుడు**

2లో

**కొమ్మా కోట్లుతో కలిసి అపహరణ స్కెచ్**

**సత్యవర్ధన్‌ను అతడి బంధువు ద్వారా ట్రాప్ చేసిన మోహన రంగారావు**

**ఈ ఇద్దరి కోసం పోలీసుల గాలింపు**



### విద్యుత్ శాఖ ఏడీఈ ఆస్తుల విలువ

## రూ.100 కోట్లకు పైనే

**రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ సతీశ్ రెడ్డి**

**హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో స్థిరాస్తులు గుర్తించిన ఏసీబీ**

**22 ఎకరాల వ్యవసాయ భూమి, ఖాళీ స్థలాలు, విల్లా, భవనాలు గుర్తించిన అధికారులు**



## రెవెన్యూ ఖాళీ!



**ఆఫీసుల్లో ఉన్నది సగం మందే**

**350 మండలాలకు తహశీల్దార్లు లేరు**

**150 డిప్యూటీ తహశీల్దార్ పోస్టులు ఖాళీ**

**ఆర్ఐ, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకూ కొరత**

వివరాలు 2లో

**ఆర్డీవో కార్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి**

**ఫిర్యాదుల పరిష్కారానికి పెద్ద అడ్డంకి**

**టార్గెట్ల ఒత్తిడితో ఉత్తుత్తి 'పరిష్కారం'**




## పేదల కోసం ఒకరోజు




**అదేరోజు పింఛన్లు పంపిణీ చేస్తున్నాం**

**నెలలో మూడో శనివారం స్వచ్ఛాంధ్రకు**

**ఆ రోజు శుభ్రత కోసమే కేటాయింపు**

**స్వచ్ఛాంధ్ర అందరి బాధ్యత కావాలి**

**85 లక్షల టన్నుల చెత్త వదిలిపోయిన వైసీపీ**

**కందుకూరు స్వచ్ఛాంధ్ర సభలో చంద్రబాబు**

2లో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్షణం ప్రజాహితం కోసం, పేదల కోసం పరితపిస్తోందని ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నారు. అందుకే నెలలో రెండు రోజులు ప్రత్యేకంగా కేటాయించామనీ, ఒకటవ తేదీ పేదలకు పింఛన్ల పంపిణీ, ప్రతినెల మూడో శనివారం 'స్వచ్ఛాంధ్ర-స్వరా?ంధ్ర' సాధన దిశగా పారిశుధ్య కార్యక్రమాలు చేపడతామని సీఎం వివరించారు. పింఛన్ల పంపిణీ బాధ్యత అధికార యంత్రాంగం చూసుకుంటే, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల్లో మాత్రం రాష్ట్రంలోని ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని చంద్రబాబు కోరారు. స్వరా?ంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన వివిధ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

# పేదల కోసం ఒకరోజు

దూబగుంట గ్రామంలో స్వచ్ఛాంధ్రపై ప్రజలకు అవగాహన కార్యక్రమంతోపాటు చెత్తను ప్రాసెస్ చేసే (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్) ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డులో జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. “సమాజంలో వాతావరణం కలుషితం అయ్యింది. ప్రజల ఆలోచనాధోరణి మారితేనే ఈ కలుషితాన్ని తుడిచి పెట్టగలం. స్వచ్ఛమైన ఆలోచనలతోనే స్వచ్ఛమైన వాతావరణం ఏర్పడుతుంది. పరిసరాల పరిశుభ్రతతోనే స్వరా?ంధ్ర సాకారం అవుతుంది. పరిశుభ్రతను బాధ్యతగా గుర్తించి ఐటీసీ సంస్థ చేస్తున్న క ృషి అభినందనీయం. పాత పుస్తకాలను రీసైక్లింగ్ చేసి కొత్త పుస్తకాలుగా ఆ సంస్థ తయారు చేస్తోంది. పాత పుస్తకాలను వారికి ఇవ్వడం ద్వారా ప్రజలకు సంపద వస్తోంది. అలాగే పేపర్ తయారీ కోసం వ ృక్షాల నరికివేత చాలా వరకు తగ్గుతుంది. ఇలా కార్పొరేట్ సంస్థలు, స్వఛ్ఛంద సంస్థలు పారిశు?ధ్య ఉద్యమాన్ని నినాదంగా తీసుకొని ముందుకురావాలి. ప్రజల్లో దీనిపై అవగాహన కల్పించడంతోపాటు చెత్త ద్వారా సంపద స ృష్టించే పద్ధతులను ప్రజలకు తెలియజేయాలి.” చంద్రబాబు కోరారు.

**పచ్చదనం 29 శాతమే...** ‘గత ప్రభుత్వం చెత్త మీద పన్ను వేసింది. ప్రజలను పీడించి పన్నులు వసూలు చేసింది. చివరికి సేకరించిన చెత్తను కూడా బయటకు తరలించకుండా ఎక్కడిదక్కడ వదిలేసి వెళ్లిపోయింది. నేను ఆ రోజు ఆ ప్రభుత్వాన్ని చెత్త ప్రభుత్వం అని విమర్శించాను. కానీ ఇప్పుడు తెలిసింది.. ఆ చెత్త ప్రభుత్వం 85లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయింది. దానిని శుభ్రం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. అక్టోబరు 2వ తేదీన గాంధీ జయంతి నాటికి రాష్ట్రంలో చెత్త నిల్వలు కనిపించకుండా చేయాలని మున్సిపల్ శాఖను ఆదేశించాను. రాష్ట్రంలో కందుకూరులో 25 టన్నుల సామర్థ్యం కలిగిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్ (ఎంఆర్ఎఫ)ను ప్రారంభించాం. ఇలాంటివి రాష్ట్రమంతా ఏర్పాటు చేయనున్నా”మని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 29 శాతం పచ్చదనం (గ్రీనరీ) ఉందని, దానిని 50 శాతానికి పెంచగలిగితే స్వఛ్ఛమైన గాలి మన సొంతం అవుతుందని, ఇందుకోసం ప్రతి ఒక్కరు మొక్కల పెంపకాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని చంద్రబాబు కోరారు. డ్వాక్రా సంఘాలు స్థాపించినప్పుడు అందరూ ఎగతాళి చేశారనీ, ఈ రోజు డ్వాక్రాలు ఆర్థిక శక్తిగా ఎదిగారన్నారు. తెలుగు యువత ప్రపంచాన్ని శాసించే స్థాయికి తీసుకెళ్లే వరకు, రాష్ట్రంలో పేదరికం లేని సమాజం ఏర్పడే వరకు శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని సీఎం అన్నారు. సమస్యలపై ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీ పరిష్కారం అయ్యేలా యంత్రాంగాన్ని నడిపిస్తున్నామని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం ఒక్క అభివ ృద్ధి పనీ చేయకపోగా రూ.10లక్షల కోట్ల అప్పులు నెత్తిన పెట్టేసి పోయిందని, అప్పులోళ్లను చూసి భయపడే పరిస్థితి తీసుకొచ్చిందని సీఎం మండిపడ్డారు. “అప్పులు ఉన్నా సరే సంపద స ృష్టిస్తాం. అప్పు చెల్లిస్తూనే అభివ ృద్ధి, సంక్షేమాలను కొనసాగిస్తా”మన్నారు.

గత ఐదేళ్లపాటు గుంతలు పడిన రోడ్లపై తట్టెడు మన్ను వేసిన పాపాన పోలేదనీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రూ.1,600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రోడ్లకు మరమ్మతులు చేశామని వివరించారు. ఈ సభలో మంత్రులు పొంగూరు నారాయణ, బాల వీరాంజనేయస్వామి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, కలెక్టర్ ఆనంద్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఖాళీ!

ఒకవైపు... జగన్ సర్కారు అడ్డగోలు ‘రీసర్వే’లతో భారీగా పెరిగిన భూ వివాదాలు! వాటి పరిష్కారం కోసం కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్న దరఖాస్తులు! మరోవైపు.. భూసమస్యల పరిష్కారాన్ని సీరియస్‌గా తీసుకున్న కూటమి ప్రభుత్వం! వాటి పరిష్కారానికి రెవెన్యూ శాఖపై ఒత్తిళ్లు! అంతా బాగానే ఉంది! కానీ.. రెవెన్యూలో ఆ స్థాయిలో సిబ్బంది ఎక్కడ? తహశీల్దార్ల నుంచి జూనియర్ అసిస్టెంట్ల వరకు పోస్టులు భారీ సంఖ్యలో ఖాళీ! మరి.. సమస్యల పరిష్కారం ఎలా? ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోంది. నిర్దిష్ట గడువులోపు వాటిని పరిష్కరించాలని స్పష్టం చేస్తోంది. అయితే సిబ్బందిలేక సతమతమవుతున్న అధికారులు.. సమస్యలను కాగితాలపైనే ‘పరిష్కరిస్తున్నారు’. అధికారులిచ్చే నివేదికలు, పీపీటీలు, ఆర్టీజీఎస్ డేటా చూసి.. ‘ప్రజా సమస్యల పరిష్కారం పరుగులు తీస్తోంది’ అని సర్కారు భావిస్తోంది. రాష్ట్రంలో 679 మండలాలు ఉన్నాయి. మండలానికి ఒక తహశీల్దారు చొప్పున 679 మంది ఉండాలి. కానీ... ఉన్నది ఎంతమందో తెలుసా? 329 మంది మాత్రమే! అంటే... 350 మండలాలకు రెగ్యులర్ తహశీల్దార్లు లేరు! ఇన్‌చార్జిలే దిక్కు! రాష్ట్రంలో రెవెన్యూ శాఖ పరిస్థితి ఇదీ! మొత్తంగా రెవెన్యూలో 45 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మండల తహశీల్దార్ కార్యాలయాలు, డివిజన్‌లోని ఆర్డీవో ఆఫీసుల్లో తగినంత మంది సిబ్బంది లేక వెలవెలబోతున్నాయి. అధికారిక లెక్కల ప్రకారం.. ప్రస్తుతం 350 తహశీల్దార్, 150 డిప్యూటీ తహశీల్దార్ (డీటీ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవికాకుండా ఆఫీసు పనికి కీలకమైన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) పోస్టులు 230, సీనియర్ అసిస్టెంట్లు–210, జూనియర్ అసిస్టెంట్ పదవులు 370 వరకు ఖాళీగా ఉన్నాయి.

**ఏమిటి కారణం...** జగన్ సర్కారు జిల్లాల విభజన చేసింది గానీ.. కేడర్ విభజన చేయలేదు. దీంతో ఉద్యోగులపై పెనుభారం పడింది. దీనికితోడు రీసర్వే కోసం తహశీల్దార్ కార్యాలయాల్లోని సీనియర్ అసిస్టెంట్లకు తాత్కాలికంగా డిప్యూటీ తహశీల్దార్‌గా పదోన్నతులు ఇచ్చారు. వారిని 670 మండలాల్లో రీసర్వే డీటీలుగా నియమించారు. జిల్లాలు, డివిజన్, మండలాల పునర్విభజనకు తగినట్లుగా కేడర్ సంఖ్యను పెంచలేదు. నియామకాలూ జరుగలేదు. కనీసం సర్దుబాటు కోసం పదోన్నతుల ప్రక్రియ కూడా చేపట్టలేదు. దీంతో చాలా చోట్ల డీటీలనే మండలాలకు ఇన్‌చార్జి తహశీల్దార్లుగా నియమించారు. రెగ్యులర్ డీటీలను కలెక్టరేట్‌లోని సెక్షన్ల సూపరింటెండెంట్లుగా మార్చారు. అయినా సిబ్బంది సరిపోవడం లేదని రీ సర్వే అప్పీళ్లను పరిష్కరించాల్సిన ఆర్ఎస్ డీటీలను కూడా తహశీల్దార్లుగా నియమించారు. కొందరు ఉద్యోగులు కక్కుర్తికిపోయి రెండేసి మండలాలకు కలిసి ఇన్‌చార్జిగా వేయించుకున్నారు. ఇంకొందరు రీసర్వే డీటీగా ఉంటూనే మండల తహశీల్దార్‌గా లేదంటే పౌరసరఫరాల శాఖ డీటీగా ఇన్‌చార్జి పోస్టు దక్కించుకున్నారు. దీంతో మండల ఆఫీసుల్లో ఫైళ్లను ముందుకు తీసుకెళ్లే సిబ్బంది తగిన సంఖ్యలో లేకుండా పోయారు. క్రియాశీల నిర?యాలు తీసుకోవలసిన డీటీ, తహశీల్దార్లు కూడా లేరు. నెల్లూరులాంటి జిల్లాల్లో రెండు మండలాలకో ఇన్‌చార్జి తహశీల్దార్ ఉన్నారు. ఇదే సిబ్బంది జగన్ ప్రభుత్వ హయాంలో రీసర్వే ఎంత అదుతేంగా చేశారో.. ఇప్పుడు ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న రెవెన్యూ ఫిర్యాదులే తార్కాణం. వాటిని పరిష్కరించడానికి తగినంత సిబ్బంది లేకపోవడంతో.. పరిష్కరించేసినట్లుగా అధికారులు చూపుతున్నారు.

**ఒక్కో డివిజన్లో 15 వేల ఫిర్యాదులు..** కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అసైన్డ్ భూముల రికార్డుల పరిశీలన, గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల వంటివి భారీగా నిర్వహించింది. ప్రజల నుంచి దాదాపు ఆరు లక్షల పిటిషన్లు అందాయి. సగటున ఒక్కో రెవెన్యూ డివిజన్ పరిధిలో 15 వేలు వచ్చాయి. ఒక్కో మండలంలో ఏడువేల విన్నపాలు వచ్చాయి. మరి.. ఇన్ని లక్షల పిటిషన్లను.. తగినంత సిబ్బంది లేని రెవెన్యూ కార్యాలయాలు ఎలా పరిష్కరిస్తాయి? ఒక ఫిర్యాదుపై విచారణ చేయాలంటే కనీసం ఒక ఆర్ఐ ఉండాలి. ఆయన ఇచ్చిన నివేదికపై నిర?యం తీసుకోవాలంటే డీటీ గానీ, తహశీల్దార్ గానీ ఉండాలి. చాలా మండలాల్లో వీరు కూడా లేరు. కూటమి ప్రభుత్వం వచ్చాక రియల్‌టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) డేటా ప్రకారం.. తమ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి 2.80 లక్షల పిటిషన్లు వచ్చాయి. అందులో 1.75 లక్షలు ఒక్క రెవెన్యూ శాఖ పరిష్కరించాల్సినవే కావడం విశేషం. ఇందులో 99.9 శాతం పరిష్కారం అయిపోయినట్లుగా రెవెన్యూ శాఖ గణాంకాలు ఇచ్చేసింది. ఆ తర్వాత ఇదే శాఖ.. రీ సర్వే జరిగిన గ్రామాల్లో సభలు నిర్వహిస్తే 2.50 లక్షల పిటిషన్లు వచ్చాయి. అందులో 90 శాతం పరిష్కారం చేశామని.. ఈ నెలాఖరుకల్లా మిగతావి కూడా పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖ తాజాగా సీఎం చంద్రబాబుకు నివేదించింది.

**ఒత్తిళ్లు తట్టుకోలేక..** ఒకవైపు సిబ్బంది లేకపోవడం, మరోవైపు లక్షల ఫిర్యాదుల పరిష్కారానికి ప్రభుత్వ పెద్దలు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారుల ఒత్తిడి. వీడియో, టెలికాన్ఫరెన్స్‌ల్లో ఇచ్చే ఆదేశాలను మండలాలు, ఆర్డీవో ఆఫీసుల అధికారులు భరించలేకపోతున్నారు. ఫలితంగా కొందరు అధికారులు.. రైతుల సమస్యలను పరిష్కరించినట్లుగా నివేదికలు పంపిస్తున్నారు. వాటిని చూసి రెవెన్యూ శాఖ భేష్ అనుకుంటోంది. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరు. ఇది మొదటికే మోసం తెచ్చేలా ఉందని రెవెన్యూ వర్గాలు అంటున్నాయి. తమ సమస్యలు పరిష్కారం కాలేదని జనం మొత్తుకుంటున్నారు.

**పరిష్కారం ఇలా..**

రెవెన్యూ ఆఫీసులు బలోపేతమైతేనే ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయి. దీనికి ఒక్కటే మార్గం.. సిబ్బంది నియామకాలు, ఖాళీల భర్తీ. ఒకేసారి వేల పోస్టుల భర్తీ సాధ్యం కాకపోవచ్చు. క్షేత్రస్థాయిలో అర్హులైన ఉద్యోగులకు పదోన్నతులిచ్చి కొంతమేర భర్తీచేయవచ్చు. 2023 నుంచి డీటీల పదోన్నతుల సమస్య నానుతోంది. ఎన్నికల సమయంలో పదోన్నతులు ఇచ్చేందుకు అధికారులు హడావుడి చేయగా కోర్టు నిలిపివేసింది. తర్వాత రెవెన్యూశాఖ పట్టించుకోలేదు. ఇప్పటికైనా స్టేను తొలగింపజేసే ప్రయత్నాలు చేసి పదోన్నతుల ప్రక్రియను చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం

“ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు టికెట్ కొనాలని నాఇ సిబ్బందికి చెప్పాను. ఈ విషయం తెలిసి నారా భువనేశ్వరి గారు... టికెట్ ఎందుకండీ... మీరు కార్యక్రమానికి రండి చాలు అన్నారు. కానీ నాకు టికెట్ కొనకుండా రావడం గిల్టీగా అనిపిస్తోంది. అందుకే నా వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నాను. నా దగ్గరికి కూడా కొందరు బాధితులు వస్తుంటారు. అలాంటి వారికి సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందన అదుతేంగా ఉంటుంది. ఎంత సేపూ పనేనా... సహాయంలోనూ వినోదం పొందవచ్చని ఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కు అభినందనలు. ఇక, నారా భువనేశ్వరి గారంటే నాకు అమితమైన గౌరవం. ఆమె ఎంత ద ృఢసంకల్పం ఉన్న వ్యక్తో నాకు తెలుసు. కష్టనష్టాల్లో ఆమె వెనుకంజ వేయకుండా నిలిచిన తీరు సూర్తిదాయకం. బాలక ృష? గారి గురించి చెప్పాలంటే... ఆయనను ఎప్పుడు కలిసినా సర్ అని పిలవాలనిపిస్తుంది. కానీ ఆయన మాత్రం బాలయ్య అని పిలువు అంటుంటారు. బాలక ృష? గారి వ్యక్తిత్వం చాలా ప్రత్యేకం... ఆయన ఎవరినీ లెక్క చేసే మనిషి కాదు. తాను అనుకున్న దానిపై గట్టిగా నిలబడతారు. తన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలు, ఇటు సేవలు... అందుకే ఆయనకు కేంద్రం పద్మభూషణ్ ప్రకటించింది” అని పవన్ కల్యాణ్ వివరించారు.

# మహిళల జోలికొస్తే మరణదండనే!

చర్చించిన డీజీపీ మహిళలపై నేరాలకు పాల్పడేవారికి తీవ్రమైన హెచ్చరికలు జారీ చేశారు. క ృత్రిమ మేధ(ఏఐ) సాయంతో ఎక్కడికక్కడ నిఘా పెంచాలని, సైకో రోమియోలపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయాలని క్షేత్రస్థాయి పోలీసులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. న్యాయస్థానాలు, న్యాయవాదులు, జైళ్లు, ఎన్‌జీవోలు, మహిళా సంఘాలు, సమాజంలో బాధ్యత కలిగిన ప్రతి వ్యక్తితో సమన్వయం చేసుకుంటూ దేశంలోనే మహిళలకు అత్యంత రక్షణ ఉన్న రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతామన్నారు. హిందూపురం నుంచి ఇఛ్ఛాపురం వరకు ఏ ఒక్క మహిళ భయపడాల్సిన అవసరం లేదని, ఏ చిన్న ఆపద ఉన్నా వెంటనే పోలీసులను సంప్రదిస్తే పూర్తి రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఆడబిడ్డల విషయంలో తమ బిడ్డలు అదుపు తప్పకుండా యువకుల తల్లిదండ్రులు కూడా జాగ్రత్త పడాలని, వారి వల్ల కాకపోతే పోలీసులతో కౌన్సెలింగ్ ఇప్పించేందుకు కూడా సంకోచించవద్దని సూచించారు. మైనర్లు, వ ృద్ధులపై యాసిడ్ దాడులు, లైంగిక వేధింపులకు పాల్పడేవారి వయసు 20 నుంచి 75 సంవత్సరాల వరకు ఉంటోందని, వీరి వల్ల బాధిత కుటుంబాలతోపాటు సమాజంలోనూ శాంతి, సామరస్యాలకు విఘాతం కలుగుతోందని, ప్రజల్లో భయం, అభద్రతా వాతావరణం నెలకొంటోందని చెప్పారు.

# బర్డ్ ఫ్లూ టెన్షన్

అంతేగాకుండా బర్డ్ ఫ్లూ సోకిన ప్రాంతాల్లో గల ఫారాల్లోని కోళ్లను పూర్తిగా పాతిపెట్టారు. అందువల్ల ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందే అవకాశం చాలా తక్కువ. అయితే కోడి మాంసం, గుడ్లు తినొచ్చా?...అంటూ పలువురు తెలిసిన వైద్యులను అడుగుతున్నారు. కోడి మాంసాన్ని అధిక డిగ్రీల్లో (160కుపైగా) ఉడికించి తినొచ్చని వైద్యులు చెబుతున్నారు. గుడ్లు కూడా బాగా ఉడకబెట్టి తినడం మంచిది. కొద్దిరోజులపాటు ఆమ్లెట్స్, సగం ఉడికిన గుడ్లు తినకుండా ఉండడం మంచిదంటున్నారు. అలాగే, గ్రిల్డ్ చికెన్, ఉడికీ, ఉడకని చికెన్‌కు దూరంగా ఉంటే మంచిదని సూచిస్తున్నారు. బర్డ్ ఫ్లూ నమోదైన ప్రాంతానికి విశాఖ దూరంగా ఉండడం వల్ల ప్రస్తుతం ఇబ్బందేమీ ఉండదని, కానీ తగిన జాగ్రత్తలను పాటించాలని పేర్కొంటున్నారు.

**ఇలా వ్యాప్తి..** సాధారణంగా కోళ్ల నుంచి మనుషులకు ఈ వ్యాధి అంత వేగంగా రాదు. ఆయా కోళ్ల ఫారాల్లో పనిచేసే వారికి వచ్చేందుకు ఎక్కువ అవకాశం ఉంటుంది. కోడి మలం, మూత్రం అంటిన వారికి ఈ వైరస్ సోకుతుందని, అది అతి తక్కువ సందరాల్లో మాత్రమే జరుగు తుందని వైద్యులు పేర్కొంటున్నారు. కోళ్ల నుంచి మనుషులకు సోకితే మాత్రం స్వైన్ ఫ్లూకు ఇచ్చే మందులు అందించి కోలుకునేలా చేస్తారు. బర్డ్ ఫ్లూ మనుషులకు సోకితే శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, డయేరియా, పొత్తి కడుపులో నొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తాయని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. కేసులు నమోదైన పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ముప్పు కొంచెం అధికంగా ఉంటుందని, కాబట్టి అటువంటి వారంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నగరంలో ప్రజలకు ఇబ్బంది లేదని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకోవడం మేలన్నారు.

# రంగ రంగా!

గన్నవరం టీడీపీ కార్యాలయంపై వైసీపీ మూకల దాడిపై పోలీసులకు ఫిర్యాదుచేసిన ముసునూరి సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల వ్యవహారంలో వంశీ కీలక అనుచరులకు ఉచ్చు బిగుస్తోంది. ముఖ్యంగా ఆయనకు గుండెకాయలాంటివాడైన ఓలుపల్లి మోహన రంగారావు అలియాస్ రంగా పేరు ఈ కేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. వంశీ ఎమ్మెల్యేగా ఉన్నన్నాళ్లూ తన వ్యవహారాలను, సెటిల్మెంట్లను, ఆర్థిక లావాదేవీలను చక్కబెట్టడానికి చుట్టూ అరాచక వలయాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈయన అనుంగు సన్నిహితుల్లో కొమ్మా కోటేశ్వరరావు అలియాస్ కోట్లు, రంగా కీలక వ్యక్తులు.. వంశీకి అత్యంత విశ్వాసపాత్రులు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి వేధించిన వ్యవహారంలో విజయవాడ పటమట పోలీసులు నమోదు చేసిన కేసులో 11 మంది నిందితులు ఉన్నట్లు పేర్కొన్నారు. దర్యాప్తు ముందుకు సాగేకొద్దీ ఈ సంఖ్య పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రంగా పేరు తెరపైకి వచ్చింది. వంశీకి సంబంధించిన రాజకీయ వ్యవహారాలన్నీ ఇతడే చూస్తుంటాడు. సత్యవర్ధన్ అంశాన్ని కూడా డీల్ చేశాడు. వంశీ ఎమ్మెల్యేగా ఉండగా గన్నవరంలో నివాసం ఉంటూ కార్యకలాపాలు నిర్వహించిన రంగా.. ప్రస్తుతం ఏలూరుకు మకాం మార్చేసినట్లు తెలుస్తోంది.

# సంత్ సేవాలాల్ 286 వ జయంతి సంబరాలు అంబరాన్ని అంటాయి : కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్‌పల్లె వెలుగు ఫిబ్రవరి 15:** చిల్కానగర్ చౌరస్తాలో శ్రీ తుల్జా భవాని లంబాడి వెలోరే అసోసియేషన్ అధ్యక్షులు కొర్య క ృషా? నాయక్ మరియు వారి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ 286 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందరరేగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ బంజారాల అభ్యున్నతి కోసం మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ఎంతో క ృషి చేశారన్నారు. సేవాలాల్ మహారాజ్ గారి గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించు కున్నామన్నారు . హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నాం. సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి.. ‘మా తండాలో మా రాజ్యం’ అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను కెసిఆర్ గారు నెరవేర్చారన్నారు . గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారు గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు ఎస్టీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు

సీఎంఎస్టీఈఐ వంటి కార్యక్రమాలను కెసిఆర్ చేపట్టారు అని కొని ఆడారు. అదేవిధంగా ఈ పర్వదినాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని తుల్జా భవాని లంబాడి వెలోరే అసోసియేషన్ డిమాండ్ ని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రభుత్వానికి సెలవుదినంగా ప్రకటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పత్లావత్ చంద్రబోస్ ,సుమన్ నాయక్, బోనత్ సంతు , కొర్య రమేష్, సునీల్ నాయక్ ,వాసు నాయక్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుందర్, హనీఫ్, అశోక్ ముదిరాజ్, శ్యామ్, మొదలగు వారు పాల్గొన్నారు.

## చర్చి ఆవరణలో తవ్వకాలు...

## బయటపడ్డ ప్రాచీన ఆలయ అవశేషాలు

**కాథలిక్ చర్చి ఆవరణలో బయటపట్ట శివలింగం,**
**హిందూ మతపరమైన చిహ్నాలు**
**ఆ ప్రదేశంలో పూజలు నిర్వహిస్తున్న హిందువులు**
**పూజలు నిర్వహించడానికి అంగీకరించిన చర్చి పెద్దలు**

కేరళలోని ఒక కాథలిక్ చర్చికి చెందిన భూమిలో పురాతన ఆలయ అవశేషాలు బయటపడటం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఒక జాతీయ మీడియా సంస్థ నివేదిక ప్రకారం, చర్చికి సంబంధించిన 1.8 ఎకరాల భూమిని కాసావా (టాపియోకా) సాగు కోసం దున్నుతుండగా, శివలింగంతో సహా అనేక మతపరమైన చిహ్నాలు వెలుగు చూశాయి. ఈ ప్రదేశం శ్రీ వనదుర్గా భగవతి ఆలయానికి ఒక కిలోమీటరు దూరంలో ఉంది. చర్చికి సంబంధించిన స్థలంలో హిందూ ఆలయానికి చెందిన అవశేషాలు బయటపడటం చర్చకు దారితీసింది. దీనిపై శ్రీ వనదుర్గా భగవతి ఆలయ కమిటీ సభ్యుడు వినోద్ కేఎస్ మాట్లాడుతూ, వాస్తవానికి ఫిబ్రవరి 4న ఈ అవశేషాలు కనుగొనబడ్డాయని తెలిపారు. అయితే, రెండు రోజుల తర్వాత అక్కడ దీపాలు వెలిగించామని, అప్పుడే స్థానికులకు ఆ ప్రదేశం గురించి తెలిసిందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, ఆలయ కమిటీ సభ్యులు చర్చి నిర్వాహకులతో సంప్రదింపులు జరిపారు. హిందూ సమాజం మనోభావాలను



గౌరవిస్తూ అక్కడ పూజలు నిర్వహించుకునేందుకు చర్చి నిర్వాహకులు అంగీకరించారని వారు తెలిపారు. పలై డయోసెస్ ఛాన్సలర్ ఫాదర్ జోసెఫ్ కుట్టియాంకల్ కూడా ఆ స్థలంలో హిందువులు పూజలు చేసుకోవడానికి అనుమతి ఇచ్చారు. దీనిని స్థానికులు స్నేహపూర్వక వైఖరిగా అభివరి?స్తున్నారు.

# ఇంటి బకాయిలు చెల్లించండి



**దమ్మాయిగూడ పల్లె వెలుగు ఫిబ్రవరి 15:** దమ్మాయి గూడ మున్సిపల్ మేనేజర్ ఏ .వెంకటేష్ దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని కుంద న్ పల్లి లోని ,విజయ ప్రభ మరియు ఐశ్వర్య కమర్షియల్ ఇంటిపన్ను బకాయిలు చెల్లిం చని కారణం చేత బకాయిలు ఎక్కువ గా ఉన్నందున వారి ఇంటికి సీల్ వేయడం జరిగింది . కావున దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని ఇంటి పన్నులు అందరు త్వరగా మున్సిపల్ కార్యాలయమునకు చెల్లించ గలరు .బకాయులు చెల్లించని యెడల ఇంటికి సీల్ వేయడం జరుగును.ఈ సీల్ వేయుటకు దమ్మాయిగూడ మున్సిపల్ మేనేజర్ ఏ.వెంకటేశం,వార్డు ఆఫీసర్స్ ,బిల్ కలెక్టర్స్ పాల్గొనడం జరిగింది.

# కమిషనర్ ఆధ్వర్యంలో స్వఛ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం.



**బేతంచెర్ల ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,సి డిఎంఎ జిల్లా కలెక్టర్ మరియు ఆర్డీఎంఏ వారి ఆదేశాల మేరకు, ప్రతినెల 3వ శనివారం నిర్వహించ వలసిన స్వఛ్ఛాంధ్ర -స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి సూచనల మేరకుశనివారం ఉదయం 9 గంటలకు బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి డోన్ రోడ్డు నందు మానవహారంగా ఏర్పడి, కార్యక్రమానికి వచ్చిన ప్రజల చేత స్వఛ్ఛాంధ్ర- స్వఛ్ఛ దినస్ కార్యక్రమం పై అవగాహన కల్పించారు.పట్టణంలోని ఇళ్ల నివాసితులకు మరి యు షాపు యజమానులకు, మీఇల్ల వద్దకు వచ్చిన పారిశుద్ధ కార్మికులకు తడి చెత్తను, పొడి చెత్తను మరియు హానికర వస్తువులను, వేరు వేరుగా చేసి ఇవ్వాలని తెలియజేశారు. మరి యు స్వఛ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అందరూ కలిసి ప్రభుత్వ ఆసుపత్రి నందు మరియు పరిసరాలను శుభ్రపరచడ మైనది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసీల్దార్ సబ్ రిజిస్టర్ఆఫ్ పోలీస్,ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు మరియు సిబ్బంది, బ్యాంకర్స్ , రాజకీయ ప్రముఖులు , నగర పంచాయితీ వార్డు కౌన్సిల్ సభ్యులు, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది,పొదుపు సంఘాల మహిళలు, సచివాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ కార్మికులు ఇన్చార్జి మేస్త్రీతదితరులు పాల్గొన్నారు.







# పందిపాడు ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి





## పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత్ర రెడ్డికి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం, ఇండస్ట్రియల్ ఎస్టేట్,శ్రీ గోడల హనుమంతురాయుడు ప్రాంతం పందిపాడు ఇందిరమ్మ కాలనీవాసులు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ శనివారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా కాలనికి కనీసం రోడ్లు,నీరు,వీధిలైట్లు, కాలువలు వంటి సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో బయటకు రాలేక పనులకు వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. అలాగే తాగడానికి నీళ కోసం మూడు కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని పేర్కొన్నారు.కాలనిలో విషపురుగులు తిరుగుతున్నాయి ఎంతో భయభ్రాంతులకు గురవుతున్నామని వారు తెలిపారు.వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే రోడ్లు నీళ్లు,అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కర్నూలు మున్సిపల్ సెక్షన్ ఇంజనీర్ కి ఫోన్ చేసి కాలనీలో సమస్యలు పరిష్కారించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాము,నాగేంద్రుడు, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత





## స్వచ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**కర్నూలు పల్లె వెలుగు ...** బాధ్యతాయుతమైన ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రతను తన బాధ్యతగా భావించాలని పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. శనివారం నగర పాలక సంస్థ అధ్వర్యంలో 20వ వార్డు మాధవి నగర్‌లోని నారాయణ ఈ-టెక్నో స్కూల్, 41వ వార్డు వీకర్ సెక్షన్ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు తడి, పొడి చెత్తా కుండీల వాడకం, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి, విద్యార్థులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జెడ్పీ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సంకల్పానికి ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత ఎంత ముఖ్యమో, పరిసరాల పరిశుభ్రత అంతే ముఖ్యమన్నారు. పరిసరాల పరిశుభ్రతలో నగర ప్రజలు భాగస్వాములు కావాలని, బహిరంగంగా చెత్తవేసే అలవాటును మానుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నగరపాలక ప్రజారోగ్యధికారి డాక్టర్ కె.విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య తనిఖీదారులు హుస్సేన్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.





## స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ లో అందరూ భాగస్వాములు కావాలి..

### నెరవాడ టిడిపి నాయకుడు జాఫర్

**కర్నూలు పల్లె వెలుగు.....** గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర పరిశుభ్రత కోసం కూటమి ప్రభుతం ప్రతి నెలలో ఒక రోజు ను ప్రత్యేకంగా కేటాయిస్తుందని టిడిపి నాయకుడు జాఫర్ అన్నారు.. కల్లూరు మండల పరిధిలోని నెరవాడ గ్రామంలో నిర్వహించిన స్వఛ్ఛ ఆంధ్ర, స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందరరేగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని టిడిపి నాయకుడు జాఫర్ ప్రారంభించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు కూడా పన్నులు వసూలు చేసిందని, చెత్త పన్ను కట్టని వారిని ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు..అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సి.ఎం చంద్రబాబు చెత్త పన్ను ను రద్దు చేయడంతో పాటు, ప్రభుత్వమే అధికారికంగా చెత్తలను తొలగించే కార్యక్రమాలను చేపడుతుందన్నారు... ఇక రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందు కు ప్రభుత్వం చేపడుతున్న స్వఛ్ఛ ఆంధ్ర, స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.. అంతకుముందు పరిశుభ్రత పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు..



# శ్రీచక్ర తంత్రంలో దాగిన మహా రహస్యాలు



**మంత్రాలయం ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** శక్తి సమ్మేళనాన్ని సూచించేవి శ్రీచక్రం ప్రధానంగా "శక్తి" (దేవి) యొక్క సన్నివేశంగా చూపబడుతుంది. ఇందులో "బిందు" (కేంద్ర బిందువు), "త్రికోణాలు" మరియు "ద్వాదశ కోణాలు" ఉంటాయి, ఇవన్నీ మన శరీరంలోని శక్తి కేంద్రమైన "కుందలిని" తిరిగి చలింప జేయడానికి ఒక సాధనంగా ఉపయోగిస్తారు. ఈ చక్రం శక్తిని ప్రతి జీవితంలో స్థిరంగా నిలిపి ఉంచేందుకు ఉపకరించడమే.పురుష-ప్రక ృతి సంశ్లేషణ: శ్రీచక్రం పురుష మరియు ప్రక ృతి లేదా సద్గుణములు మరియు దుష్టగుణముల మధ్య ఉన్న సంబంధాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈసమతుల్యత యొక్క ద్వారానే, ఆధ్యాత్మిక పరివర్తన మొదలవుతుంది. ఇది దైవత్వం మరియుమానవత్వం యొక్క సంగమాన్ని సూచిస్తుంది. ధ్యాన-సాధన: శ్రీచక్రం, ధ్యాన మరియు సాధన ద్వారా సాధన శక్తిని చేరుకోవడానికి ఒక మార్గం. ఇది మానసిక శాంతి, ఆత్మ అన్వేషణ మరియు చైతన్య ఉత్తేజనకు దారి తీస్తుంది. సమానతా మరియు యోగా: దీని యొక్క ప్రతి అంశం (బిందువు, దిశ, కోణాలు) బాహ్య ప్రపంచంతో పోల్చుకుని, మానసిక, శారీరక, మరియు ఆధ్యాత్మిక యోగాలను ప్రతిబింబిస్తుంది. శ్రీచక్రాన్ని ధ్యానిస్తే, మనం మన స ృష్టికి మరియ అంతర్జాతీయ శక్తులకు సంబంధం తెలుసు కోవచ్చు. సంస్కృతములోని రహస్యాలు: శ్రీచక్రంయంత్రాన్ని చక్కగా అర్థం చేసుకోవడం అనేది సాంస్కృతిక మరియు భాషా పరిజ్ఞానం మీద ఆధారపడి ఉంటుంది. అటువంటి అర్థాలు ఈ చక్రంలో దాగి ఉన్న శక్తిని కూడా అవగాహన చేయగలుగుతాయి. ఈవిధంగా, శ్రీచక్ర తంత్రం కేవలం ఒక యంత్రం మాత్రమే కాకుండా, ఒక ఆధ్యాత్మిక మార్గం, జీవిత సాధన మరియు సమాజంలో శక్తి సమ్మేళనాన్నిఅన్వేషించేందుకు ఒక మార్గం అవుతుంది. మీకు ఇలాంటి తాంత్రిక అంశాలపై మరింత ఆసక్తి ఉన్నట్లయితే, దానికి సంబంధించిన వివరణలు, సాధనాలు, లేదా ఇతర అంశాలను కూడా చెప్పగలను.

# హారతి మహత్యం



**మంత్రాలయం ఫిబ్రవరి15 పల్లె వెలుగు (ప్రతినిధి)**దేవునికి హారతిని కాసేపు చూపించిన తర్వాత కింద పెట్టి, మనం హారతి స్టాండ్ పట్టుకునే స్తలంలో ఆకుతో నీరు చల్లి మరలా దాన్ని కుటుంబ సభ్యులకు అక్కడ ఉన్న భక్తులకు చూపి కల్లకద్దుకో మనందరి ఆనవాయితీ. దీని వెనుక సైన్స్ ఏమిటంటే...కొంచెం సేపు మంగళహారతి చదువుతూ దేవుడి చుట్టూ తిప్పిన తర్వాత, కొన్ని హారతి స్టాండ్లు వేడెక్కుతాయి. హారతిని నిరచవరామంగా అలానే పట్టుకుంటే కాలే ప్రమాదం ఉంది కనుక కింద పెట్టి ఆ స్థలంలో కొంచెం నీరు చల్లితే వేడి తగ్గి మరల అక్కడ ఉన్న వాళ్ళు కళ్లద్దుకోమని చూపించడానికి ఇబ్బంది లేకుండా ఉంటుందని అలాంటి ఏర్పాటు చేశారు. అది ఎందుకు చేస్తున్నది తెలియక ఒకరిని చూసి ఒకరు చేయటం అలవాటుగా మార్చుకొని అది ఒక ఆచారంగా మారిపోయింది

# కష్టాల నుంచి తప్పించుకుంటున్నారా.?

**మంత్రాలయం ఫిబ్రవరి 15 పల్లె వెలుగు (ప్రతినిధి)** జీవితాంతం కష్టపడాల్సిందే. ఈరాయి కథ చదివితే మీకే అర్థమవుతుంది. కథలు వాస్తవలకు దూరంగా ఉన్నా. జీవితానికి సరిపడ సందేశాన్ని అందిస్తాయి. చిన్న కథల్లోనే ఎంతో పెద్ద సందేశం దాగి ఉంటుంది. అలాంటి ఒక మంచి కథ గురించి ఈరోజు తెలుసుకుందాం..మనలో చాలా మంది కష్టం అంటే భయపడతారు. వీలైనంత వరకు కష్టాలకు దూరంగా ఉండాలని ఆశిస్తుంటారు. అయితే కష్టాలకు దూరంగా ఉండాలని ప్రయత్నిస్తే. భవిష్యత్తులో మరిన్ని కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే గొప్ప సందేశాన్ని అందించే ఓ కథ చదివితే మీఆలోచన మారడం ఖాయం. ఒక శిల్పకారుడు అడవిలో నడుచుకుంటూ వెళ్తుంటాడు. ఆసమయంలో అతనికి ఒక బండ రాయి కనిపిస్తుంది. రాయి చూడ్డానికి బాగా ఉండడంతో వెంటనే తన చేతిలోని ఉలిని తీసుకొని రాయితో ఏదైనా చెక్కుదామని ప్రయత్నిస్తాడు. ఒక దెబ్బ వేసే సరికి ఆరాయి స్పందిస్తుంది. నాకు చాలా నొప్పిగా ఉంది. దయచేసి నన్ను వదిలేయ్ కావాలంటే వేరే రాయిని చూసుకో అని చెబుతుంది. దీంతో ఆశిల్పకారుడు కొంత ముందుకు వెళ్తాడు. అక్కడ మరో రాయి కనిపిస్తుంది. దీంతో ఆరాయిని చెక్కుదామని సిద్ధమౌతాడు. అయితే ఆరాయికి కూడా నొప్పి పుడుతుంది. కానీ ఓర్పుగా నొప్పిని భరిస్తుంది. కాసేపటికే ఆ బండరాయి కాస్త వినాయకుడి విగ్రహంగా మారుతుంది. తర్వాత శిల్పాకారుడు అక్కడి నుంచి వెళ్లిపోతాడు. ఇదేసమయంలో అటుగా వెళ్తున్న ఓసాధువు వినాయకుడి విగ్రహాన్ని చూసి రోజూ పూజ చేస్తుంటాడు. దీంతో గ్రామస్తులంతా ఆవిగ్రహాన్ని పూజించడం మొదలు పెడతారు. ఇదే సమయంలో కొబ్బరి కాయ కొట్టాలని అనుకుంటారు. కొబ్బరికాయ కొట్టేందుకు బండ కోసం వెతుకుతాడు శిల్పకారుడు మొదట చూసిన రాయినే తీసుకొచ్చి కొబ్బరి కాయ కొట్టేందుకు ఉపయోగిస్తాడు. దీంతో ప్రతీ క్షణం కొబ్బరి దెబ్బలతో ఆ రాయికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఉలి దెబ్బలకు ఒక్కరోజు ఓర్చుకుని ఉంటే జీవితాంతం ఇన్ని దెబ్బలు తినాల్సిన అవసరం ఉండేది కాదు. అని ఆరాయి బాధపడుతుంది. నీతి: పైన కథలోని మొదటి రాయిలాగే మనలో కూడా చాలామంది కష్టాలను తప్పించు కోవాలని చూస్తుంటారు. సులభమైన జీవితం కోసం చూస్తుంటారు. అయితే కష్టాలను భరిస్తాననే సంతోషం వస్తుందనే గొప్ప సందేశం ఈకథలో ఉంది. కొన్ని రోజులు ఓపికగా కష్టాన్ని భరిస్తే రెండో రాయిలాగా జీవితాంతం సంతోషంగా ఉంటుంది.

# స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ లో అందరూ భాగస్వాములు కావాలి..

## ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు పల్లె వెలుగు....**గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్ర పరిశుభ్రత కోసం కూటమి ప్రభుతం ప్రతి నెలలో ఒక రోజు ను ప్రత్యేకంగా కేటాయిస్తుందని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలో నిర్వహించిన స్వఛ్ఛ ఆంధ్ర, స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు..ఈ సందరరేగా చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని ఎం.పి ప్రారంభించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు కూడా పన్నులు వసూలు చేసిందని, చెత్త పన్ను కట్టని వారిని ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు..అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సి.ఎం చంద్రబాబు చెత్త పన్ను ను రద్దు చేయడంతో పాటు, ప్రభుత్వమే అధికారికంగా చెత్తలను తొలగించే కార్యక్రమాలను చేపడుతుందన్నారు... ఇక రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందు కు ప్రభుత్వం చేపడుతున్న స్వఛ్ఛ ఆంధ్ర, స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపు నిచ్చారు.. అంతకుముందు పరిశుభ్రత పై నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎం.పి పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు..



# బాల నేరస్తుల్లో వుండే నేర స్వభావాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించాలి





**కర్నూలు పల్లె వెలుగు ....** గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మరియు వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్థి, కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి శనివారం అనగా 15-02-2025 న స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో బాలుల న్యాయ చట్టం గురుంచి అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. కబర్థి అంతర్జాతీయ బాలల వడంబడిక ప్రకారం రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక నిబందనలపై పోలీసు అధికారులకు అవగాహన కల్పించారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మాట్లడుతూ బాల నేరస్తుల్లో వుండే నేర స్వభావాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి కౌన్సిలింగ్, విద్యాబోధన ద్వారా వారిలో మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుందని తెలియజేశారు. బాల నేరస్తుల్లో నేర స్వభావాన్ని నియంత్రించి మంచి మార్గంలో నడిపించేందుకు అందరు కృషి చేయాలని చైర్మన్ కమ్ ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ టీ. అపర? పిలుపునిచ్చారు. జువినైల్ జస్టిస్ యాక్ట్ గురించి ఎక్సజ్ మేజిస్ట్రేట్ సరోజనమ్మ తెలియజేసారు .ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ పలు రంగాలకు సంబంధించి ఎలాంటి సేవలలో లోపంగానీ, నష్టంగానీ, అన్యాయంగానీ జరిగితే తక్షణమే పర్మనెంట్ లోక్ అదాలత్, కర్నూలు వారికీ వినతిపత్రంతో పాటు, తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు . ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా అతి తక్కువ సమయంలో న్యాయం అందజేస్తామని తెలిపారు. మహిళా డి. ఎస్. పి. శ్రీనివాస ఆచారి పిల్లలు కేసు ల పట్ల ఎలా విచారణ చెయ్యాలో పోలీసులకు తెలియజేశారు.మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చంద్ర శేఖర్ బాలుర మానసిక రుగ్మతలపై సూచనలు సలహాలు తెలియజేసారు. మానసిక సమస్యలకొరకు టోల్ ఫ్రీ నెంబర్ (%ఐశ్రీవమిఖుం%) 14416 కర్నూలు ప్రభుత్వ బాలుర పరిశీలన గృహం సూపరింటెంట్ హుసేన్ భాష మాట్లాడుతూ బాలుర సంక్షేమం గురుంచి వివరించి బాలల పట్ల పాటించాల్సిన నిబందనలు కేసుల విచారణ అంశాల గురుంచి వివరించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ శ్రీమతి జుబేదా బేగం గారు పిల్లల దత్తత చట్టం గురుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డి. సి. పి. ఓ. శారద,నంద్యాల డి. సి. పి. పి. ఓ. స్వప్న ప్రియదర్శిని, జె. జె. బి. మెంబర్స్ మాదవి, సునీత కర్నూలు మరియు నంద్యాల జిల్లాల ప్రత్యేక జువైనల్ పోలీస్ యూనిట్ సిబ్బంది , సంభందిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం





**నోడల్ అధికారి డాక్టర్.రఘు**

**కర్నూలు పల్లె వెలుగు .....** కర్నూల్ నగరం లోని సి %--%క్యాంప్ సెంటర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో నులిపురుగులపై విద్యార్థులకు జిల్లా సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్.రఘునాథ్ అవగాహన కల్పించినారు, .అనంతరం మాట్లాడుతూ ఈనెల 10 వతేదీన ఆల్బెండజోల్ మాత్ర ఏదైనా కారణాలతో తీసుకోకుండా మిగిలిపోయిన పిల్లలు సోమవారం 17 వతేదీన తీసుకోవాలని తెలిపారు,1-2 సంవత్సరముల పిల్లల కు పాలలోకాని,నీళ్ళలో కానీ పొడి చేసి త్రాపించాలి,2-3 పొడి చేసి త్రాపించాలని , 3-19 సంవత్సరముల పిల్లలు భోజనము అనంతరము ఈ పురుగుల నివారణ మాత్రను చప్పరించి మింగాలని తెలిపారు, కలుషితమైన ఆహారము,కలుషితమైన నీరు తీసుకోవడము,పరిసరాలు పరిశుభ్రంగాఉంచు కోకపోవడము,వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడము, ఉడకని మాంసం తినడం ద్వారా కొంకి పురుగులు, నులిపురుగులు,ఏలికా పాములు ప్రేగుల్లో చేరి పిల్లల్లో సంక్రమిస్తాయని తెలిపారు, ఎ%శీ%త తిన్న బరువు పెరగకపోవడము,క్రమ క్రమంగా బరువు తగ్గడము ,కడుపులో నొప్పి,తిన్న ఆహారము సరిగ్గా జీర్ణం కాకపోవడము,మానసికంగా ,శరీరకంగా అస్థిమితంగా ఉండడము,మలబద్దకం,వికారం,వాంతులు, కడుపులో ఉబ్బరంగా ఉండడము రాత్రి సరిగ్గా నిద్దుర పట్టకపోవడము,రక్తహీనత,ఎదుగుదల లేకపోవడము,చర్మంపై దద్దుర్లు రావడము లాంటి లక్షణాలు ఉంటాయని రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే వారిలో తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తాయని తెలిపారు.,1-19 ఏళ్ళ లోపు పిల్లలందరు నులిపురుగుల నివారణ మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని, ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వలన ఎలాంటి ప్రమాదం ఉండదు, చిన్నారుల్లో శారీరక మానసిక ఎదుగుదల పెరుగుతుంది, రక్తహీనతను నియంత్రిస్తుంది,పోషకాహార ఉపయోగాలను మెరుగుపరుస్తుంది, ఏకాగ్రత ,నేర్చుకోగల సామర్థ్యం పెరుగుతుంది.ఈ కార్యక్రమములో హెడ్ మాస్టర్ మహేశ్ ,ఉపాధ్యాయులు ధనలక్ష్మి , డెమో శ్రీనివాసుల శెట్టి ,డెప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి మరియు ప్రొజెక్టనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# పేరాబత్తుల గెలుపు కోసం కూటమి నేతల ప్రచారం





**మలికిపురం చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 15: పల్లె వెలుగు ..** ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం విజయం కోసం కూటమి నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి, రామేశ్వరం, గుడిమూల, అంతర్వేది కర, మోరి, మలికిపురం మండలం పడమటిపాలెం, కేశనపల్లి గ్రామాల్లో శనివారం నాడు కూటమి నేతలు పట్టభద్రుల ఓటర్ల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖరంకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ముఖ్యంగా రెండవ శనివారం ఉపాధ్యాయుల సెంటర్ క్లాసులు జరుగు తుండటంతో ఆయా కేంద్రాలలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, మాజీ మంత్రి పీతల సుజాత, రాజోలు నియోజకవర్గ జనసేన సమన్వ యకర్త గుండుబోగుల పెదకాపు, జిల్లా బిజెపి అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, ఆచంట నియోజకవర్గ టిడిపి పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, రాజోలు నియోజకవర్గ టిడిపి పరిశీలకులు చిటికెన రామ్మోహన్ రావు, రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్, సఖినేటిపల్లి మండల టిడిపి అధ్యక్షులు ముప్పర్తి నాని, ప్రధానకార్యదర్శి తాడి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీ మంగెన భూదేవి, జనసేన నాయకులు తాడి మోహన్, టిడిపి నాయకులు వాగంటి స్వామి, సత్తిరాజు స్వామి, రుద్రరాజు రాజా, బందెల పద్మ, పిండి సత్యనారాయణ మూర్తి, తాడి మోహనబాబు, చెల్లుబోయిన జయ సూరిబాబు, అయినపల్లి సత్యనారాయణ, పులగం రమేష్, చెల్లింగి లీలా శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు అల్లూరి సత్యనారాయణ రాజు(అటారం మాస్టారు), పడమటిపాలెం సర్పంచ్ ఆకుల స్వామినాయుడు, కేశనపల్లి సర్పంచ్ యెనుముల నాగు, అడబాల విజయ్, అడబాల సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ తిరుపతి లో అందరూ భాగస్వాములు కావాలి.



**డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, మునికృష్ణ**

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15పల్లె వెలుగు ..** స్వచ్ఛ తిరుపతిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, మునిక్రిష్ణ? లు ప్రజలకు పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్వరా?ంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో వేర్వేరుగా చెత్త ఇవ్వడంపై సింగాలగుంటలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునిక ృష్ణ? మాట్లాడుతూ ప్రతి నెలా మూడవ శనివారం స్వరా?ంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నగరంలో పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇందులో ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాలు, కార్యాలయాలు శుభ్రం చేసుకుంటే మన వీధితో పాటు, మన నగరం శుభ్రంగా ఉంటుందని అన్నారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ కూడా మన ఇంటితో పాటు, మన కార్యాలయం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, మీ తల్లిదండ్రులకు, చుట్టుపక్కల వారికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నరేంద్ర, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డి.ఈ.లు రాజు, మధు, మహేష్, రమణ, ప్రసాద్, లలిత, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ నరేంద్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీకాంత్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, మస్తాన్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## వై ఎస్ ఆర్ సి పి కార్యకర్తలపై నాయకులపై జరుగుతున్న దాడులను వేధింపులను చూస్తూ ఊరుకోం...

**మాజీ ఎమ్మెల్యే లు శిల్పా చక్రపాణి రెడ్డి . శిల్పా రవి రెడ్డి...**

**- టిడిపి నాయకుల అరాచకాలు దౌర్జన్యాలు చూస్తూ ఊరుకోం'**

**- పోలీసు అధికారులు న్యాయం చేయకపోతే నిరసనకు దిగుతాం..**





**నంద్యాల ప్రతినిధి:-ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై నాయకుల పై దాడులు చేస్తూ అన్యాయంగా వ్యవహరిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్పిఓకు ఎస్పీ మంద జావలి ఆల్ ఫోన్స్ ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీశైలం మరియు నంద్యాల నియోజకవర్గాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితిని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై నాయకులపై టిడిపి నాయకులు దాడులు చేస్తూ పోతుంటే తాము చూస్తూ ఊరుకోవడానికి సిద్ధంగా లేమని టిడిపి అరాచకాలను అడ్డుకుంటామని ఎంత దాకా అయినా సిద్ధంగా ఉన్నామని వారు పేర్కొన్నారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గం బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త, రైతు పుల్లయ్య తనను టిడిపి నాయకులు రామలింగారెడ్డి ఎమ్మెల్యే ప్రోద్బలంతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ పురుగుల మందులు సేవించి ఆత్మహత్య యత్నానికి పాల్పడుతూ సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం తెలిసిందే. ఈ ఘటనలో పుల్లయ్య ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో హాస్పిటల్లో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి బాధితున్ని హాస్పిటల్లో కలిసి పరామర్శించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ...శ్రీశైలం నియోజకవర్గంలో జరుగుతున్న అరాచకాలను దౌర్జన్యాల గురించి నంద్యాల జిల్లా ఎస్పీ మంద జావలి ఆల్ఫోన్స్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పరిస్థితిని వివరించడం జరిగిందన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లోని రైతు వైఎస్ఆర్సిపి కార్యకర్త పుల్లయ్యను ఎమ్మెల్యే ప్రోద్బలంతో టిడిపి నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని దానికి తాళలేక పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేసుకోవడం ఎంతో బాధాకరమన్నారు. ఈ విషయంపై బండి ఆత్మకూరు ఎస్సై బాధితుడు పుల్లయ్య యూరియా కొరతతో ఆత్మహత్య ప్రయత్నం చేశాడని అసత్యపు స్టేట్మెంట్లో కేసును నమోదు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఈ విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం కోరడం జరిగిందన్నారు. అలాగే మసీదుపురం గ్రామంలో ఇటీవల వైఎస్ఆర్సిపి కార్యకర్తల ఇంటి పైకి టిడిపి నాయకులు వెళ్లి దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేశారని, అయితే ఈ ఘటనలో దాడి చేసిన వారే బాధితులపై కేసులను నమోదు చేయించడం దుర్మార్గమని అన్నారు. దీనిపై ఎస్పీకి ఏఎస్పీ మంద జావలి విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు. టిడిపి పాలనలో రోజురోజుకు దుర్మార్గాలు దౌర్జన్యాలు ఎక్కువ జరుగుతున్నా యన్నారు. అలాగే నంద్యాల జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో కూడా టిడిపి నాయకుల దౌర్జన్యకాండ పెరిగిపోతుందని పోలీసు అధికారికి వివరించారు. పోలీస్ అధికారులు న్యాయం పక్షాన నిలవాలని న్యాయం చేయకపోతే తమ నిరసన గలాన్ని వ్యక్తం చేయడం జరుగుతుందని తెలిపారు. కొన్ని మండలాలలో పోలీస్ స్టేషన్లో ఎస్సైలు టిడిపి కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారిపై కూడా పోలీసు ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని, న్యాయం వైపు నిలవాలని విజ్ఞప్తి చేశారు. నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గంలో సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. ఐపీఎస్ అధికారిగా ఉన్న మంద జావలి ఆల్ఫోన్స్ నేరుగా నంద్యాలకు పోస్టింగ్ కావడం శుభ పరిణామంగా భావిస్తున్నామన్నారు. విధుల పట్ల నిబద్ధతతో అలసత్వం లేకుండా న్యాయం వైపు ఆమె ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల మండలం రాయమాల్ పురం గ్రామంలో ఇటీవల జరిగిన ఘటనపై ఎస్పీకి వివరించడం జరిగిందని, పేదల ఇళ్ల పై టిడిపి నాయకులు దాడులు చేశారని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. చట్టం ఎవరికి చుట్టం కాకూడదని, చట్టాన్ని ఎక్కడైనా అలసత్వం లేకుండా సంబంధిత అధికారులు అమలు చేయాలని, తప్పు ఎవరు చేసినా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ఆర్సిపి కార్యకర్తలను అనుబంధంగా ఉన్న నాయకులను వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి నాయకులపై కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అన్యాయాన్ని అణిచివేసేందుకు పోలీసులు కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు అధికారులు న్యాయం వైపు నిలబడకపోతే నిరసన గలాన్ని తమ గొంతుకను వినిపించాల్సి వస్తుందని, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి ,అద్నకేల్ క ృష్ణారెడ్డి, గని కరిం, సోమశేఖర్ రెడ్డి పార్వతు రాయమల్లూరం భాష, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ నగర్ 38వ వార్డు నందు వేగవంతంగా ప్రారంభం అయిన రోడ్డు పనులు.రోడ్డు పనులను దగ్గర ఉండి పరిశీలించిన వార్డ్ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు

**రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం.డి. ఫరూక్,నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం.డి. ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం.డి. ఫయాజ్ ఆదేశాలతో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు అభివృద్ధి పనులు....**

**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా స్థానిక 38వ వార్డు వై.యస్. ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం.డి. ఫరూక్ ఇటీవల రోడ్డు పనికి భూమి పూజ చేశారు.భూమి పూజ చేసిన 15 రోజుల్లోనే వేగంగా రోడ్డు పనిని ప్రారంభించారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారం వచ్చిన కొద్ది రోజుల లోపే వార్డు నందు దాదాపు 2కోట్ల రూపాయలతో రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు రోడ్డు పనులని దగ్గర ఉండి పరిశీలించారు.అంతేకాక ఇసుక,కంకర,సిమెంట్ వంటివి నాసిరకంగా కాకుండా తగిన మోతా దులో వాడాలని కాంట్రాక్టర్ కి సూచించారు. న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందని అని వార్డు ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మండ్ల గుర్రప్ప,సచివాలయ సిబ్బంది,జాఫర్,రమణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కానాల గ్రామస్తుల పక్షాన నిలబడతాం న్యాయం కోసం పోరాడుతాం..

**. మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రవిచంద్ర కిషోర్ రెడ్డి**

**- వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో అర్హులైన పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను లాక్కోవడం దుర్మార్గం.**

**- మూడు సెంట్లు ఇస్తామని ఎన్నికల సందరరేగా ఇచ్చిన వాగ్దానాన్ని టిడిపి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి.**

**- జిల్లా స్థాయి అధికారులు పేదల వైపు న్యాయం వైపు నిలబడా**

**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** ఇటీవల నంద్యాల మండలం కానాల గ్రామంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో అర్హులైన పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలకు సంబంధించి టిడిపి నాయకులు ఇళ్ల స్థలాలను, పట్టాలను లాక్కునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పేద ప్రజల ఇళ్లస్థలాలను, పట్టాలను లాక్కోవడం దుర్మార్గమైన చర్యని అన్యాయంగా పేదలపై టిడిపి నాయకులు దౌర్జన్యం చలాయిస్తున్నారని, పోలీసు అధికారులు వీరికి న్యాయం చేయాలని కోరుతూ శనివారం ఎస్డిపిఓ ఏఎస్పి మంద జావలి ఆలోన్స్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి కానాల గ్రామస్తులకు జరిగిన అన్యాయాన్ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి తెలియజేశారు..

అనంతరం మీడియాతో మాజీ ఎమ్మెల్యే కిషోర్ రెడ్డి మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలను ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే గత ప్రభుత్వంలో అర్హులైన పేదలకు పంపిణీ చేసిన ఇళ్ల పటాలను, స్థలాలను టిడిపి నాయకులు దౌర్జన్యంగా లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని, ఇది దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. అలాగే నంద్యాల పట్టణం ఎస్సార్బీసీ కాలనీ సమీపంలోని కుందూ నది ప్రాంతంలో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలలో టిడిపి నాయకులు మట్టిని అక్రమంగా తవ్వుకుంటూ నివాస యోగ్యంగా లేనివిధంగా ఆ ప్రాంతాన్ని చేస్తున్నారని అన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో సంబంధిత ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ ఉన్నారని అటువంటి వాటిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానాల గ్రామంలో జగనన్న కాలనీలో పేదలకు ఇచ్చిన పట్టాలను లాక్కోవడం, తిరిగి కొత్త పట్టాలను ఇస్తామని చెబుతూ కొత్త పట్టాలను ఇవ్వడానికి ఇళ్ల స్థలానికి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడా తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ఎంతో అభ్యంతరకరమైన విషయమని అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఇటువంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదని స్పష్టం చేశారు. కానాల గ్రామస్తుల పక్షాన తాము నిలబడతామని న్యాయం వైపు పోరాడుతామని అన్నారు. పోలీసు అధికారులు పేదల పక్షాన నిలిచి న్యాయం వైపు ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# ప్లాస్టిక్ నిర్మూలనతో క్యాన్సర్ ను జయిద్దాం..

**ప్రతి రెండు, మూడు కుటుంబాల్లో క్యాన్సర్ కి ప్లాస్టిక్ ఒక్క కారణంగా ఉంది...**

**ప్లాస్టిక్ వినియోగాన్ని రోజురోజుకు తగ్గించేందుకు ప్రజల సహకారం ఎంతో ముఖ్యం...**

**ప్లాస్టిక్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను అందుబాటులో ఉంచడం జరిగింది...**

**మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం నేటి నుండే ప్లాస్టిక్ కి స్వస్తి చెప్పండి .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15, పల్లె వెలుగు** ప్రతి రెండు మూడు కుటుంబాల్లో క్యాన్సర్ కు ప్లాస్టిక్ ఒక కారణంగా ఉందని, ప్రజలు స్వఛరేదంగా ప్లాస్టిక్ నిర్మూలనకు ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఎస్ జె జి ఎం హై స్కూల్ (కేశవరావు హై స్కూల్) ఆవరణలో "స్వర? ఆంధ్ర – స్వఛ˜ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఈ మూడో శనివారం "సోర్స్ – రిసోర్స్ అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి, భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఈరోజు క్లాత్ బ్యానర్ పై పెయింట్ చేసి ప్రదర్శించడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ప్లాస్టిక్ మన ఆరోగ్యాన్ని ఎలా కబళిస్తుందో తెలిసికూడా దాని వైపే ముగ్గు చూపటం అవసరమా అని ప్రశ్నించారు? మన జిల్లాలో ముఖ్యంగా భీమవరం పరిసర ప్రాంత గ్రామాలలో ప్రతి రెండు, మూడు కుటుంబాల్లో ఒకరు క్యాన్సర్ పేషెంట్ కావడానికి ప్లాస్టిక్ కారణంగా ఉంది అనడంలో ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు మనం వెనక్కి తీసుకోలేనంతగా ఊరు, వాడ నిండిపోయాయన్నారు. దీని కారణంగా గాలి, నీరు, భూమి అన్ని కలుషితమై ప్రజలు, జంతువులు అనారోగ్యాల పాలు కావడం తెలుస్తూనే ఉందన్నారు. నాగరిక జీవనాన్ని అలవర్చుకున్న ప్లాస్టిక్ వినియోగంలో మాత్రం అనాగరికంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సింగపూర్ లాంటి దేశాల ప్రజలు పరిశుభ్రతకు పాటిస్తున్న విధానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇది మన కోసం చేస్తున్న కార్యక్రమమని, మన ఆరోగ్యాన్ని, మన పిల్లల భవిష్యత్తును నిర్దేశించే కార్యక్రమంగా ఆలోచన చేసి ఉద్యమ రూపంలో ముందడుగు వేయాలన్నారు. స్వఛరేద సంస్థలు ప్లాస్టిక్ ను నిరోధించే అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై ముందుకు వచ్చే ఎన్జీవోలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలన్నారు. హెూటల్స్, కర్రీ పాయింట్ లు, టీ షాపులు, ఫంక్షన్ హాల్స్ ప్లాస్టిక్ బదులుగా బయో వస్తువులను వినియోగించాలని, వాటిని నగరంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గత మూడు మాసాలుగా భీమవరం పట్టణంలో ప్లాస్టిక్ నిషేధించి పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, వ్యాపారస్తులు ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలన్నారు. దీనిలో భాగంగా గత నెల రోజులుగా జిల్లా కలెక్టరేట్లో ప్లాస్టిక్ వస్తువులు స్థానంలో స్టీల్ వాటర్ బాటిల్స్, స్టీల్ ప్లేట్స్, స్టీల్ టీ కప్స్ వినియోగిస్తున్నట్లు ఈ సందరరేగా తెలిపారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ టిరాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2014లో రెడ్ పోర్ట్ నుండి భారత ప్రధానమంత్రి స్వఛభారత్ కార్యక్రమాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను చేపట్టి అమలు చేయడం జరుగుచున్నదన్నారు. ప్లాస్టిక్ కవర్లలో ఎవరైనా ఇచ్చిన తిరస్కరించాలని, అలాగే వినియోగదారులు సంచులు తీసుకురాకపోతే వస్తువులు అమ్మ వద్దని సూచించారు. ఏ అలవాటైనా మనసు మనిషి అలవర్చుకోవాలంటే 21 రోజులు పడుతుందని ఒక అధ్యయనంలో తేలిందన్నారు. ప్రతిరోజు మనం తెలిసో తెలియకో 5 గ్రాముల ప్లాస్టిక్ ను వివిధ మార్గాల ద్వారా తింటున్నామని, సంవత్సరానికి సుమారు 260 గ్రాములు మన కడుపులోకి వెళుతుందన్నారు. ప్లాస్టిక్ ని హరించుకునే శక్తి మానవులకు లేదన్నారు. అది మన కడుపులో ఒక వస్తువుగా మిగిలిపోతుందన్నారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజల కోసం చేపడుతుందని, దీనిలో ఏ వ్యాపారుల ప్రయోజనాలు ఉండవు అనేది గ్రహించాలన్నారు. కార్యక్రమానికి హాజరైన వారితో జిల్లా కలెక్టర్ స్వఛతేంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. చివరగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మహిళలకు గుడ్డ సంచులను, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వస్తువులను వ్యాపారస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డిఆర్డిఏ పిడి ఎమ్ ఎస్ ఎస్ వేణుగోపాల్, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, సంఘ సేవకులు కంతేటి రామరాజు, మున్సిపల్ సహాయ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఏసిపి ఎం శ్రీలక్ష్మి,, మున్సిపల్, మెప్మా, డిఆర్డిఏ సిబ్బంది, పాల్గొన్నారు.

# కిసాన్ మేళాలో ఆకట్టుకున్న వినూత్న ఆగ్రోటిక్ సేంద్రీయ ఉత్పత్తులు











**సిరివెళ్ల న్యూస్:** నెల్లూరు వ్యవసాయ పరిశోధన స్థానంలో శుక్రవారం నిర్వహించిన కిసాన్ మేళా లో వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులు తద్వారా మేలైన యాజమాన్య పద్ధతులను రైతుల దరి చేర్చడమే లక్ష్యంగా నిర్వహించిన కిసాన్ మేళాలో భాగంగా రైతన్నలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వినూత్న ఆగ్రోటెక్ మ్యూజియం శ్రీనివాస్ రెడ్డి, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బిల్లా రాజేష్ యాదవ్, ధన్ లా, నెల్లూరుఎస్ ఓ .సి హెచ్ వేణు, కావలి వై రామక ృష?, ఎస్ ఎస్ ఓ . శ్రీకాళహస్తి, గూడూరు ఎస్ ఓ .వినాయక కుమార్, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. కిసాన్ మేళా ఎంతో ప్రయోజనకంగా సాగింది. ఆధునిక సాంకేతికత లాభసాటి వ్యవసాయం నిదానంతో వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి, సంస్థ ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినూత్న ఆగ్రోటిక్ ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆధునిక పరికరాలు అన్నదాతల్లో కొత్త ఆలోచనలు రేపించాయి. రైతు సోదరులకు సమగ్ర వ్యవసాయ విధాన నమూనాను ఏ ఆర్ ఎస్ ప్రాంగణంలో శాస్త్రవేత్తల పరిశీలనకు ఉంచారు. ప్రస్తుత తరుణంలో రైతుకు ఇదంతా ప్రయోజకరమని శాస్త్రవేత్తలు చెప్పారు. లాభసాటి వ్యవసాయం చేకూరేలా వినుత్న వారి సేంద్రియ ఎరువులు ఎంతో ఉపయోగకరమన్నారు. పంటలకు ఏ తెగులు వచ్చినా ఏ మందులు ఎంత మోతాదులో వాడాలన్న వివరాలు, ఎరువుల పిచికారి తదితర అంశాలపై వివరించారు.

పంటల తెగుళ్లు తట్టుకుని అధిక దిగుబడి సాధించింది వినూత్న అగ్రి టెక్ ఎల్.ఎల్. పి వారి ఉత్పత్తులైన సేంద్రియ ఎరువులనురైతు సోదరులు వాడటం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ంఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్– 22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# రెవిన్యూ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని రెవెన్యూ అధికారులకు రెవెన్యూ చట్టాలపై వర్క్ షాప్**





**వైయస్సార్ జిల్లా, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15: పల్లె వెలుగు** రెవిన్యూ అధికారులు తమ పనితీరు మెరుగుపరచుకొని, అర్జీలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు బాధ్యతాయుతంగా, జవాబుదారి తనంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సభా భవన్ లో పులివెందుల, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని తహసీల్దార్లు, డీటీలు, , వీఆర్వో,మండల సర్వేయర్ల తో రెవెన్యూ అంశాలు, వివిధ చట్టాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం(వర్క్ షాప్) జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు,తదితరులు పాల్గొన్నారు ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ%ొా% రెవిన్యూ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. వ్యవస్థలో లోపాలు సరిదిద్దుకొని ముందుకు వెళ్లగలిగినప్పుడే శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఏలాంటి సమస్య అయినా కాలాతీతం చేయకుండా వేగంగా స్పందించి చట్టప్రకారం చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఆయా గ్రామాల వారిగా క్రోడీకరించుకోవాలని సూచించారు. ప్రతి వారం పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం పై ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్ష చేస్తోందని, అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించడమే మన బాధ్యత అని తెలియజేశారు. వేగంగా స్పందించి క్షేత్రస్థాయిలో వాస్తవాలను విచారణ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకొని అర్జీలను నాణ్యతగా సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవని హెచ్చరించారు. భూముల అంశంలో నిబంధనలను ద ృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి చట్ట ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. గ్రామస్థాయిలో గుర్తించిన అర్జీలను పరిష్కరించడానికి నిరీ?త షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు వారంలో నాలుగు రోజులు విజిట్ చేసి పూర్తి అవగాహనతో పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ ఎంక్వయిరీలు నిర్వహించేటప్పుడు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమన్వయంతో కలసి పనిచేయాలన్నారు.జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రతి ఒక్క మండల స్థాయి అధికారులపై పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు.అలాగే ప్రభుత్వ భూముల ఆక్రమించుకునే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు రెవెన్యూ అధికారులు అసైన్డ్ భూములు, ఆర్ ఓ ఆర్, పట్టాదారు పాస్ పుస్తకాలు,చట్టాలు తదితర అంశాలపై పూర్తి అవగాహన కలిగి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో పులివెందుల ఆర్డీవో చిన్నయ్య,జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ, పులివెందుల, ల్యాండ్స్ సర్వే ఎడి మురళీక ృష?,జమ్మలమడుగు డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,డిప్యూటీ తహశీల్దార్లు, సర్వేయర్లు,వీఆర్వో లు,తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛతతోనే పరిశుభ్రత సాధ్యం

**- గండి దేవస్థానంలో స్వర?ఆంధ్ర, స్వఛతేంధ్ర**



**వేంపల్లె, ఫిబ్రవరి 15 పల్లె వెలుగు ప్రతినిధి :** స్వఛతేతోనే పరిశుభ్రత సాధ్యమని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ కావలి క్రిష?తేజ అన్నారు. శనివారం దేవస్థానంలో ఛైర్మన్ తో పాటు ఇఓ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో స్వర?ఆంధ్ర, స్వఛతేంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ పరిసరాల్లోని చెత్తాచెదారాన్ని తొలగించి, పరిశుభ్రత చేశారు. అలాగే ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ వెంకటస్వామి, మాజీ బోర్డు సభ్యులు బ్రహ్మానందరెడ్డి, అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మిశెట్టి కిరణ్ ను పరామర్శించిన మంత్రి

**రామాపురం చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం రామాపురం మండలం, ఓబుల్ రెడ్డి గారి పల్లెలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బొమ్మిశెట్టి కిరణ్ ను మంత్రి పరామర్శించారు. ఈ సందరరేగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... బొమ్మిశెట్టి కిరణ్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనేవారని నేడు ఆయన అనారోగ్యానికి గురి కావడం చాలా బాధాకరంగా ఉందన్నారు. బొమ్మిశెట్టి కిరణ్ మంచి మెడిసిన్ వాడి త్వరగా కోలుకోవాలని మంత్రివర్యులు ఆయనకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం... గిరిజన చట్టాలను కాపాడతాం

**రాజకీయ అవకాశాలు కల్పించి ఆర్థికంగా పైకి తెచ్చింది టీడీపీనే**
**సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న తాండాలను పంచాయతీలుగా చేసి అధికారాలు ఇచ్చాం**
**సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం**
**ఆయన అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో నిలిచిపోతాయి**
**-సీఎం చంద్రబాబు నాయుడు**
**సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన సీఎం**



ఉండవల్లి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15: పల్లె వెలుగు సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**సంత్ సేవాలాల్ స్ఫూర్తిని భావితరాలకు అందిస్తాం** నేడు పవిత్రమైన రోజు. శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో క ృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. బ్రిటీష్ వారు, అన్యమత పాలకులు బంజారాలను మతమార్పిడిపై ఒత్తిడి తెచ్చినా సేవాలాల్ తలవంచలేదు. ప్రజల కోసం అనేక ఉద్యోమాలు చేశారు. వీటిలో పేరీ ఫర్ ఒకటి. మత మార్పిడులు అరికట్టడం, ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం సేవాలాల్ సిద్ధాంతాలు. సేవాలాల్ ఒక్క ఏపీకే కాకుండా దేశమంతా తిరిగి విద్య, వైద్యంపై ప్రజలను చైతన్య పరిచారు. పేదలకు సేవ చేయడం, సామాన్యుడిగా జీవించడం నేర్పించారు.

**గిరిజన చట్టాలను కాపాడతాం** సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. ఎన్టీఆర్ పేదలకు ముఖ్యంగా గిరిజనులకు సేవ చేసి చూపించారు. ఆయన స్ఫూర్తితో కొండప్రాంతాల్లో ఉండే గిరిజనులతో పాటు, మైదానంలో ఉండే యానాదులు, బంజారాలు, చెంచులకు సంక్షేమం అందిస్తున్నాము. గిరిజన చట్టాలను కాపాడతాం. గిరిజన, మైదాన ప్రాంతాల్లో జీరో ప్రావర్టీ ప్రణాళిక పెట్టుకున్నాం. పేదలు ఎక్కువ ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా సేవలు అందిస్తాము. ఉగాది నుంచి పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుడతాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10 శాతం మంది... అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. పబ్లిక్-ప్రైవేట్-పీపుల్స్-పార్టనర్ షిప్ విధానం అమలు ద్వారా పేదరిక నిర్మూలనకు అడుగులు వేస్తాం. సంపద స ృష్టించి పేదలకు అందిస్తాము. ప్రజలే మనకు ఆస్తి. ద ృఢ సంకల్పం, దూరద ృష్టితో పనిచేసిన దైవ సమానుడైన సేవాలాల్ ఆశయాలను నెరవేర్చుతాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ మా నినాదం. ఈ మూడు సిద్ధాంతాల ఆధారంగా స్వరా?ంధ్ర విజన్ 2047 రూపొందించాము. దాని కోసం 24 గంటలూ పనిచేస్తాం. సమాజంలో ప్రతి పేదవారికి అండగా పనిచేస్తాం. శ్రీ సేవాలాల్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలుచేసి గిరిజనులను అన్నివిధాలా పైకి తీసుకొస్తాం. సమైక్యాంధ్రలో 500 జనాభా ఉన్న గిరిజన తండాల్లో అగ్రవరా?ల వారే పెత్తనం చేసేవారు. దీంతో ఆ తాండాలను పంచాయతీలుగా మార్చాం. ఆర్థికంగా అండగా నిలిచాం. గిరిజనులను ఎమ్మెల్యేలు, మంత్రులను చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో వరంగల్ కు చెందిన చందూలాల్ ను మొదటిసారిగా మంత్రిని చేశాం. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## సచివాలయాల పరిధిలో ఉన్న వివిధ రకాల సర్వే నివేదికను గడువులోగా పూర్తిచేయాలి..

**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**



భీమడోలు చీఫ్ బ్యూరో ,ఫిబ్రవరి,15: పల్లె వెలుగు సచివాలయాల సిబ్బందికి కేటాయించిన విధుల టార్గెట్ ను త్వరితగతిన పూర్తిచేసి నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్వఛతేంధ్రా-స్వఛదీవాస్ కార్యక్రమంలో భాగంగా గుండుగొలను గ్రామంలో పాల్గొన్న అనంతరం కలెక్టర్ వెట్రిసెల్వి భీమడోలు తహశీల్దారు కార్యాలయంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిపివో కె. అనురాధ, బి.సి సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, తహశీల్దారు రమాదేవి, యంపిడివో పద్మావతి, సచివాలయాల కార్యదర్శులు, విఆర్ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ సదస్సుల అర్జీలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, హౌసింగ్, భూసర్వే, ఆధార్ నమోదు, ఆధార్ డిట్స్, వాటర్ ట్యాంకు క్లీనింగ్, క్లోరినేషన్, ప్రభుత్వ ఆస్థుల స్వాదీనం, తదితర అంశాలపై మండలంలోని పంచాయితీల వారిగా సమీక్ష చేశారు. ఎట్టి పరిస్థితుల్లోను గడువులోపు ఏరోజుకారోజు ఫొటోలతో సహా నివేదకలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్.



ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,15: పల్లె వెలుగు ఎమ్మెల్సీ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి తపాలా బ్యాలెట్ కు అవకాశం కల్పించినట్లు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఫిబ్రవరి 27వ తేదీన జరగబోవు ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం, ఎన్నికల విధులలో పాల్గొను సిబ్బంది వారి యొక్క ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించు కోవచ్చునన్నారు. ఎన్నికల విధులలో పాల్గొను సిబ్బంది వారి యొక్క ఓటు హక్కును వినియో గించుకునేందుకు ఫారం-12 ను జిల్లా రిటర్నింగ్ అధికారి, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టబద్రుల నియోజక వర్గం/జిల్లా కలెక్టర్, ఏలూరు వారికి ది 20-2-2025 సా. 5.00 గం లోపు సమర్పించా లన్నారు. సిబ్బంది ఫారం-12 ను నుండి డౌన్లోడ్ చేసుకొన వలసింది గా కోరారు. పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేయు సిబ్బంది ఫారం-12 తో పాటు వారికి డ్యూటీ కేటాయింపు చేసిన ఉత్తర్వులు ప్రతి జతపరచ వలసిందిగా కోరారు.

# గత ప్రభుత్వ నాయకులు చేసిన భుఆ క్రమణలను బయటికి తీయాలి..



**పేదల ఇళ్లను కూల్చడానికి కసరత్తు చేస్తున్న అధికారులపై తిరుగుబాటు తప్పదు...**
**సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరిక**
**పేదల ఇళ్ల జోలికొస్తే అధికారులపై నిరంతర ఉద్యమం చేపడుతాం..నిరవధిక దీక్షలకు సైతం వెనుకాడం**

బద్వేల్ ఫిబ్రవరి 15 పల్లె వెలుగు : ఇల్లు లేని నిరుపేదలు గత ప్రభుత్వ హయాంలో దక్కకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో భూ పోరాటాలు చేసి గోపవరం మండలం పి పి కుంట వద్ద మరియు బద్వేల్ మండలం సి కొత్తపల్లి, భాకరాపేట గుడిసెలు వేసుకొని కాలక్రమంలో చిన్నపాటి రేకుల షెడ్లు నిర్మించుకొని అక్కడే స్థిర నివాసం చేస్తున్నారని కానీ నేడు వైసీపీ నాయకుల మాటలు విని ఏదో ఒక విధంగా వాటిని తొలగించాలని చూస్తుండటం అలాంటి వారికి కొంతమంది కూటమి నాయకులు కూడా పొంతపడటం సిగ్గుచేటని పేదల ఇళ్ల జోలికొస్తే తిరుగుబాటు చేయక తప్పదని కమ్యూనిస్టు పార్టీలకు కేసులు, జైలు కొత్త కావని తక్షణమే అధికారులు పునరాలోచన చేసి పేదల పక్షాన నిలబడాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు శనివారం సిపిఐ కార్యాలయం జేపీ భవనం నందు పడిగే వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే బద్వేల్ నియోజకవర్గంలో జరిగిన భూ ఆక్రమణలు తగ్గుతాయని వైసీపీ నాయకుల వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటారని భావిస్తే నేడు అందుకు భిన్నంగా సిండికేట్ రాజకీయాలు నడుపుతూ పేదలు రెండు స్థలాలను గుంజుకుని తిరిగి వారికి కట్టబెట్టాలని ప్రభుత్వ అధికారులు చూస్తున్నారని 10 సంవత్సరాల కాలంగా ఉన్న కాలనీలను సైతం కూల్చివేస్తామని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని నిజంగా రెవిన్యూ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే బద్వేలు గోపవరం కాశీనాయన అట్లూరు మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు వైసీపీ పెద్దలు గద్దలుగా వాలిపోయి కాజేశారని వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేక పోతున్నారని ఆయన ప్రశ్నించారు దళితుల ఓట్లతో గద్దెలెక్కిన ప్రజా ప్రతినిధులు పేదలకు అండగా ఉండాల్సింది పోయి పేదలకు అన్యాయం చేయండి అనేటువంటి పద్ధతిలో తొలగించమని తీర్మానం చేయించడం బాధాకరం జరుగుతున్న భూ పోరాటాలలో ఇంటి నిర్మాణాల కోసం ఒక్కొక్కరు లక్షల నుండి రెండు లక్షల రూపాయల వరకు హెచ్చించి రేకుల షెడ్లు వేసుకున్నారని అలాంటి వారి పట్ల మానవత్వం లేదా కనీసం వారు లద్దదారులా కాదా అని పరిశీలన కూడా చేయకుండా



డ్రోన్ కెమెరాలు పెట్టి ఫోటోలు వీడియోలు తీయించి ప్రజలను భయాందోళనకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు పేదల కాలనీల జోలికి వస్తే ఎంతటి పరిణామాలను ఎదురుకోవడానికైనా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కేసులు పెట్టిన జైళ్లకు పంపించిన ఏ ఒక్క నాయకుడు నెరవకూడదని పేదల కోసం జైలు ఊచలు లెక్కపెట్టిన ఇబ్బందేమీ లేదని అధికారుల తీరును నిరసిస్తూ సోమవారం నుండి ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని ఈ అవినీతి రెవెన్యూ అధికారుల బండారం బయట పెడుతూ ప్రతిరోజు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ ఏరియా కార్యవర్గ సభ్యులు పి బాలు, పీవీ రమణ, ఇమ్మానియేల్ పెంచలయ్య విజయమ్మ నాగేష్ రవికుమార్ సునీల్ కుమార్ నాయకులు వెంకటయ్య ఓబులేసు షాహిదా ఓబులమ్మ, లక్ష్మమ్మ నాగ సుబ్బయ్య రమణయ్య సుబ్బారెడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మనిషి సృష్టించిన ప్లాస్టిక్ మనిషినే తినేసేంతగా విస్తరించింది :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




పాలకొల్లు చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 15 నంది పత్రిక మనిషి స ృష్టించిన ప్లాస్టిక్ మనిషినే తినేసేంతగా విస్తరించిందని, దీని కారణంగా పెద్ద ఎత్తున క్యాన్సర్ బారిన పడుతున్నారని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శనివారం పాలకొల్లు మండలం చింతపర్రు గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వఛ్ఆంధ్ర - స్వఛ్దివాస్" కార్యక్రమంలో భాగంగా "సోర్స్ - రిసోర్స్" అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ స్థానిక ప్రజలు, వివిధ శాఖల సిబ్బందితో స్వఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మనిషి స ృష్టించిన ప్లాస్టిక్ మనిషినే తినేస్తుందని, దీని కారణంగా పెద్ద ఎత్తున క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. నీటిలో, భూమిలో, గాలిలో విపరీతంగా కలిసిపోయి వనరులను కలుషితం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక సర్వే ప్రకారం వివిధ పదార్థాల ద్వారా ప్రతి వ్యక్తి ప్లాస్టిక్ ను ప్రతిరోజు స్వల్పంగా తినడం జరుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం ఒక్కరితో ముడిపడినది కాదని, ప్రతి ఒక్కరూ స్వఛ్ఛందంగా ముందుకు వస్తేనే నియంత్రణ సాధ్యం అన్నారు. దీనిలో భాగంగా తొలి ప్రయత్నంలో జిల్లా కలెక్టరేట్ నందు ప్లాస్టిక్ వస్తువులు బదులుగా స్టీల్ వస్తువులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. అలానే ప్రతి ప్రభుత్వ శాఖలో ప్లాస్టిక్ బదులు ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించడం జరుగుచున్నదన్నారు. పెక్సీల స్థానంలో గుడ్డ క్లాత్ పై పెయింటింగ్ వేస్తే పర్యావరణానికి ఎటువంటి హాని కలగదని, దీనిని కొనసాగించాలన్నారు. ఇంటి వద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని, ఇలా చేయడం వలన పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడుగలిగిన వారం అవుతాం అన్నారు. కూరగాయలు, పళ్ళు, సరుకులు కొనడానికి వెళ్లినప్పుడు తప్పనిసరిగా చేతి సంచిని తీసుకుని వెళ్లడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ నిషేధం ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. చేయి చేయి కలిస్తేనే ఇటువంటి కార్యక్రమాల్లో మంచి ఫలితాలను సాధించగలమని, అందరూ కలిసికట్టుగా ప్లాస్టిక్ నిర్మూలనకు ముందడుగు వేయాలన్నారు. అనంతరం ప్లాస్టిక్ నిషేధిద్దాం అనే కాన్సెప్ట్ తో తయారు చేసిన సెల్ఫీ పాయింట్ నందు జిల్లా కలెక్టర్ ఫోటో దిగారు. స్థానికులకు జ్యూట్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం అదే గ్రామంలో నిర్వహిస్తున్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి తొలుత మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కంపోస్ట్ ను తయారు చేస్తున్న వివరాలను దశల వారీగా అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణ శ్రీ, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వరరావు, ఎంపీపీ చిత్తూరు కనకమహాలక్ష్మి, తాహసిల్దార్ వై.క ృష? కిషోర్, ఎంపీడీవో ఎన్ ఉమామహేశ్వరరావు, పంచాయతీరాజ్ టెక్నికల్ కోఆర్డినేటర్ ఎన్.ఎడ్వర్డ్, స్థానిక పెద్దలు పి.క ృష?ంరాజు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# తడిచెత్త,పొడిచెత్త ఇంటివద్దే విభజించాలి..



**ఇంటితోపాటు సమీప పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే బాధ్యత ప్రతి ఒక్కరిది..**
**చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి..**
**జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.**

ఏలూరు చీఫ్ బ్యూరో,ఫిబ్రవరి,15: పల్లె వెలుగు ఇంటితోపాటు సమీప పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో చెత్తనుండి సంపద స ృష్టించే కేంద్రాన్ని శనివారం స్వఛ్ ఆంధ్రా-స్వఛదీవాస్ కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి గ్రామంలో పారిశుధ్య కార్మికుల ద్వారా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే మూడురకాల బుట్టలను అందజేసే విధానాన్ని గ్రామంలో వున్న నివాసితులను అడిగితెలుసుకున్నారు. అదే విధంగా తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే ప్రక్రియ గురించి ఇంటి యజమానులను ఆరాతీశారు. గ్రామంలో డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను ప్రతి శుక్రవారం క్లీన్ చేసే విధానాన్ని పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఎక్కడా కూడా డ్రైవేజీలో చెత్త నిల్వ లేకుండా చూడాలని ఆదేశించించారు. పబ్లిక్ కుళాయిలు లీకేజీలు లేకుండా అరికట్టి నీటిని వ ృధా కాకుండా చూడాలన్నారు. అనంతరం ఆగ్రామంలో ఉన్న చెత్తనుండి సంపదను తయారుచేసే కేంద్రాన్ని సదర్శించారు. కేంద్రంలో వున్న చెత్త నుండి తయారుచేసే సేంద్రీయ ఎరువును పరిశీలించి వీటిని రైతులకు సరఫరాచేసే విధానాన్ని, కేంద్రంలో పనిచేసే సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. పారిశుధ్యకార్మికులతో మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రతే కాకుండా కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వారికి అందజేస్తున్న చేతి గ్లౌజులు, మాస్కు, డ్రెస్ కోడ్, బూట్లు, ప్రతిరోజు ధరించి చెత్తను సేకరించాలని తెలిపారు. పారిశుద్య విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేకమైన ద ృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి చెత్తనుండి సంపద తయారుచేసే కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్రంలో పనిచేస్తున్న వారిపై ఉందన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే ప్రక్రియపై గ్రామ ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడం ద్వారా ఇంటిలో వున్న వ్యర్థాలను వేరు వేరు బుట్టలద్వారా ఇవ్వడం వల్ల చెత్తనుండి సంపదను తయారుచేసే కేంద్రంలో పని సులభతరం అవుతుందని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిపివో కె. అనురాధ, యంపిడివో పద్మావతి, తహశీల్దారు రమాదేవి, ఇవోపిఆర్డి , తదితర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## జిల్లాలోని ప్రముఖ శివాలయాలలో
# మహా శివరాత్రికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చెయ్యాలి.



### సామాన్య భక్తులు సైతం ఇబ్బందిలేని స్వామివారి దర్శనం కలిగేలా ఏర్పాట్లు ఉండాలి.
### జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు ...

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** శనివారం జిల్లా కలెక్టరేటు వశిష్ట కానారేన్స్ హాల్లో ఈ నెల 26న మహా శివరాత్రిని పురస్కరించుకుని జిల్లాలోని ప్రముఖ శివాలయాల్లో చేయవలసిన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ, వివిధ శాఖల అధికారులతో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, జిల్లా ఏయస్పి వి.భీమారావు సంయుక్తంగా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధరరేగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి పర్వదినం సందరరేగా జిల్లాలో అన్ని దేవాలయాలలో భక్తులకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు సమన్వయంతో సమర్థవంతంగా విధులు నిర్వహించి విజయ వంతం చేయాలన్నారు. జిల్లాలో ప్రముఖ శివాలయాలు అయిన పాలకొల్లు, భీమవరం, నత్తా రామేశ్వరం, జుత్తిగ, ఆచంట పెనుగొండ, లక్షణేశ్వరం, యనమదుర్రు, శివదేవుని చిక్కాల తొమ్మిది దేవాలయాల నందు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసి భక్తులకు సులువుగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు. గత అనుభవాలను ద ృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలపై దేవాలయాల వారీగా సమీక్షించారు. పారిశుధ్యం నిర్వహణ, విద్యుత్తు దీపాలు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, జనరేటర్లు, చలువ పందిర్లు, బ్యారికెట్లు, పార్కింగు ప్లేసు, క్యూలైన్లు ఏర్పాట్లు, గజఈత గాళ్ళను, పోలీసు బందోబస్తు, తదితర వాటిని వేగవంతంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టం యందు బార్కెట్లను, బట్టలు మార్చుకునే తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఏటువంటి అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఘాట్లను శు భ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి చిన్న సంఘటనలు జరగకుండా మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి యం.వెంక ేటేశ్వర్లు అన్నారు. జిల్లా ఏయస్పి వి.భీమారావు మాట్లాడుతూ శ్రీ మావుళ్ళమ్మ వారి ఉత్సవాలను కలిసి కట్టుగా పనిచేసి విజయవంతంగా పూర్తి చేశారని, ఇదే స్ఫూర్తితో జిల్లాలో మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం పూర్తి చేయాలన్నారు. సామాన్య భక్తుల సయితం ఏటువంటి చిన్న ఇబ్బందులు తలెత్తకుండా సులువుగా దర్శనం అయ్యేలా చూసి తిరిగి



ఇంటికి చిరునవ్వుతో వెళ్ళేలా పనిచేద్దామన్నారు. గత అనుభ వాలను ద ృష్టిలో పెట్టుకుని, ఇప్పుడు అంచనాలకు మరో 20 శాతం కలిపి అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆధునిక టెక్నాలజీ సిసి, సోలార్, డ్రోన్ల కెమెరాలను వినియోగించాలన్నారు. 24 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు పోలీసు బందోబస్తు ఎంతమంది కావాలన్నా ఇస్తామని, జిల్లాలో వార్డు, గ్రామ సచివాలయాల మహిళా పోలీసులను వినియోగి స్తామని తెలిపారు. అక్రమ మద్యం, మత్తు పదార్థాలు, జుదం జరక్కుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఆకతాయి లు, పిక్ పాకెట్స్ పై డేగకన్ను వేస్తామని, యన్ సిసి, యన్ యస్ యస్, స్వఛరేద సేవా సంస్థలు సభ్యుల సేవలను వినియోగిస్తామని జిల్లా ఏయస్పి వి.భీమారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారి ఇ.వి. సుబ్బారావు, జిల్లా అగ్నిమాపకదళ అధికారి బి.శ్రీనివాసరావు, ఆర్. బి.యస్. కె.పి.వో డా.సి.హెచ్. భావన, కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరిం టెండెంట్ యం.సన్యాసిరావు, డిప్యూటీ తహాశీల్దారు ఇ.నాగా ర్జున, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టరు వి.వెంకటేశ్వర రావు, దేవాల యాల కార్యనిర్వహణ అధికారులు డి.రామక ృష?ం రాజు, యం.శ్రీనివాస రావు, యాళ్ళ సూర్యనారాయణ, వేంద్ర సోమేశ్వరి, కర్రి శ్రీనివాసు, కె.వి.సాగర్,జి.రామ పెద్దింట్ల రావు,ఆర్.వి.వి. రామచంద్ర కుమార్, ఏ.వి. సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్వచ్ఛఆంధ్ర -స్వర్ణ దివస్ కార్యక్రమం
### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె. వెంకటేశ్వర్లు,




**కర్నూలు పల్లె వెలుగు** .కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో స్వఛ ే ఆంధ్ర -స్వర? దివస్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆసుపత్రి ఆవరణలో ఉన్న క్యాజువాలిటీ, ఏఎంసి, మరియు పీజీ క్వార్టర్స్ లో ఖాళీ స్థలంలో చెత్తను చీపురి పట్టి తో చెత్త ను ఊడ్చి శుభ్రపరిచినట్లు తెలిపారు. స్వఛ ే ఆస్పత్రి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. ఆసుపత్రి పలు విభాగాలలో శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్క వైద్య సిబ్బంది క ృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి %జూ=మీ%, డా.వెంకటేశ్వ రరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, నర్సింగ్ సూపరింటెండెంట్, సావిత్రిబాయి, మరియు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేరాలనుఅరికట్టేందుకే..... నిఘా నేత్రాలు,




### పట్టణ పరిధిలో 80 సీసీ కెమెరాలు ఏర్పాటు,

**ఆత్మకూరు ఫిబ్రవరి15 పల్లె వెలుగు** పట్టణ పరిధిలో దొంగతనాలు యాప్ టీచింగ్ లాంటి నేరాలు అరికట్టి శాంతి భద్రతలను కాపాడిందుకే నిఘా నేత్రాలు ఏర్పాట్లు చేస్తున్న సీఐ రాము తెలిపారు, ఈ సందరరేగా సిఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ,డిఎస్పి రామంజి నాయక్, ఆదేశాల మేరకు పట్టణంలో 80 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు, గౌడు సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, నంద్యాల టర్నింగ్, పాయింట్, పెద్ద మసీదు, పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం, సంగమేశ్వర సర్కిల్, వెంగల్ రెడ్డి నగర్, కిషన్ సింగ్ వీధి, అమ్మవారి శాల, సాయిబాబా గుడి రోడ్డు, బాలికల ఉన్నత పాఠశాల, కస్తూరిబా పాఠశాల, ఫారెస్ట్ చెక్ పోస్ట్, చరకకాలని, నల్ల కాల్వ, కరివేనా, స్మృతి వనం, తదితర ప్రాంతాల్లో మొత్తం 80 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు, చిన్నచిన్న గొడవలు జరిగినప్పుడు, బస్టాండ్ పాఠశాలల వద్ద అమ్మాయిలపై ఈవ్ టీజింగ్ రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తెలియని వాహనాలు ఢీ కొట్టి పరారైనప్పుడు, దొంగతనాలు జరిగినప్పుడు, సీసీ కెమెరా ఆధారంగా వాటిని చేదించేందుకు ఏర్పాటు చేశామన్నారు, ఆత్మకూర్ పట్టణాన్ని మొత్తం నిఘానేత్రంలో ఉంచి శాంతిభద్రతలకు భంగం కలగకుండా చర్యలు



తీసుకుంటామన్నారు, ప్రజారక్షనే ధ్యేయంగా ప్రజా సేవకులు గా మెరుగైన సేవలందించి ప్రజలకు రక్షణ కల్పించ డంతోపాటు న్యాయం చేస్తామన్నారు, నేరాలను అరికట్టి పట్టణ మండల పరిధిలో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పి ప్రజలకు అన్నివేళలా అందుబాటు ఉంటామని అన్నారు,

## యాగంటి దేవస్థానంలో మరుగుదొడ్ల నిర్వహణకు వేలంపాట



**బనగానపల్లె ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** యాగంటి దేవస్థానము నందు ఏడాది పాటు మరుగుదొడ్ల నిర్వహణకు లైసెన్స్ హక్కుల కోసం శనివారం యాగంటి దేవస్థానం లో బహిరంగ వేలంపాట నిర్వహించారు ఈ వేలంలో మరుగుదొడ్ల నిర్వహణ లైసెన్సు హక్కు ను 01.03.2025 నుండి 28.02.2026 వరకు నిర్వహించుకొనుటకు గాను పాతపాడు కు చెందిన పి.మధుసుధాకర్, పి.వెంకటరమణ రూ.11,65,000/- కు హక్కులు దక్కించుకున్నారు. వేలము నందు తనిఖీ అధికారి పి.హరిచంద్రరెడ్డి, కార్యనిర్వహణాధికారి చంద్రుడు, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర -స్వర్ణ ఆంధ్ర దివాస్ కార్యక్రమం..




**వెలుగోడు ఫిబ్రవరి 15 పల్లె వెలుగు :** బోయరేవులలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో స్వఛ ే ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత సామాజిక శు భ్రత పాటించాలని ప్రజలను కోరారు, తడి చెత్త పొడి చెత్త మరియు విషపు వ్యర్థాలను వేరువేరుగా విభజించి ఆకుపచ్చని మరియు నీలం రంగు చెత్త డబ్బాల్లో వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ద సామన్న , గ్రామ పెద్దలు, పంచాయతీ సెక్రెటరీ నాగరాజు సచివాలయ, అంగన్వాడి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ తనిఖీలు



**కర్నూలు పల్లె వెలుగు** .. ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ , కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్ , కర్నూలు ను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్థి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శనివారం అనగా 15-02-2025 న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్థి ,కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి రాష్ట్ర న్యాయ సేవల అధికారం ఆదేశాల మేరకు శనివారం కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ ను సందర్శించి ఆ హాస్ట ల్స్ లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల ద ృష్టికి తీసుకొనివేళతాము అని తేలేయజేశారు. అనంతరం విధ్యార్థులకు ఉచిత న్యాయ సహాయం కోరువారు లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్-15100 ఉపయోగించుకోవలసిందిగా కోరారు.అనంతరం హాస్టల్ లో గల పిల్లలైన విషు? ప్రియా, లలిత, శిరీష పుట్టిన రోజు వేడుకలను జిల్లా జడ్జి స్వయముగా కేకులు తెప్పించి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మూడవ పట్టణ పోలీవ్ సి. ఐ. పి. శేషయ్య ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యం
### - జడ్పీ సీఇఓ ఓబులమ్మ



**వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 15:** పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని జిల్లా జడ్పీ సిఇఓ ఓబులమ్మ అన్నారు. శనివారం స్థానిక అమ్మవారిశాల వీధిలో స్వఛతేంధ్ర, స్వర?ఆంధ్ర కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆయా ప్రాంతాల్లో పెరుకుపోయిన వ్యర్థాలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఆమె మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు శుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివ ృద్ధి అధికారి శ్రీనివాస్, ఎంపిడిఓ కుళాయమ్మ, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, పంచాయతీ అధికారి సుబ్బారెడ్డి, ఏఓ సోమశేఖర్ రెడ్డి, సిబ్బంది రఘునాథ్ రెడ్డి, మల్లికార్జున, వార్డుసభ్యుడు అంజీ, డ్వాక్రా మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**కర్నూలు పల్లె వెలుగు**.....కోడుమూరు నియోజకవర్గం, కర్నూలు మండలం, గార్గేపురం గ్రామంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, స్వఛ ే ఆంధ్ర, స్వఛ ే దివస్ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉండాలని, మీతో పాటు మీ చుట్టుపక్కల వాతావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే తడి చెత్త పొడి చెత్త ద్వారా రీసైక్లింగ్ చేసి వర్మీ కంపోస్ట్ ద్వారా క ృత్రిమ ఎరువులను తయారు చేసి ఎరువులను పంట పొలాలకు వాడడం ద్వారా, నాణ్యమైన పంటలను పండించవచ్చును. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘునాథ్ గారు, పంచాయతి సెక్రటరీ పురుషోత్తం , నరేంద్ర నాథ్ రెడ్డి , సీతారామ రెడ్డి , అలిపిర, తాహెర్ బేగ్, తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం



**కర్నూలు పల్లె వెలుగు**........జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం కర్నూలు నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి డాక్టర్ %ూ%.శాంతికళ ఆద్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్ కార్యక్రమం లో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశు భ్రం చేయించడం జరిగినది. ఈ సందందరరేగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ భారత్ మిషన్ లో బాగంగా ప్రతి నెలా మూడవ శనివారాన్ని "స్వచ్ఛత దివస్" గా పరిగణిస్తూ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాదికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు హెల్త్ అండ్ వేల్నేస్స్ సెంటర్స్ నందు ఈ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తదుపరి ప్రోగ్రాం అధికారులు మరియు కార్యాలయ సిబరేదితో కలిసి స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి అరుణ , డాక్టర్ నాగప్రసాద్, డాక్టర్ ఉమా , సంచార వాహన క్లినిక్ జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రఘు , డెమో శ్రీనివా సులు , సూపరిం టెండెంట్ శ్రీనివాసులు , అన్నపూర?మ్మ మరియు కార్యాలయ సిబరేది పాల్గొన్నారు.



## రేపు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

**కర్నూలు పల్లె వెలుగు ....** నగరంలో వివిధ వార్డుల్లో అభివ ృద్ధి పనులకు ఆదివారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, నగరపాలక మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేయనున్నారు. కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 50, 2, 12, 24, 23వ వార్డుల్లో రూ.2.42 కోట్ల సాధారణ నిధులతో కొత్తపేటలోని ముస్లిం స్మశాన వాటి అభివ ృద్ధి పనులకు, వివిధ కాలనీల్లో మురుగు కాలువల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారు. ఆయా కాలనీల ప్రజలు శంకుస్థాపన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని అధికారులు కోరారు.

## టిడిపి నాయకుల వేధింపులు



**వెలుగోడు నవంబర్ 15 పల్లె వెలుగు**

టీడీపీ నాయకుల వేధింపులు తాళలేక ఆత్మహత్య కు పాల్పడిన చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పుల్లయ్య ను శనివారం కర్నూలులోని ఏ ఆర్ కె ఏ హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించిన శ్రీశైలం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి వీరితో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ...

# కోళ్ళ ఫామ్స్ లో అపరిశుభ్రత పెద్ద సమస్యగా ఉంది..

**షెడ్స్ అడుగు బాగాన పౌల్ట్రీ లిట్టర్ అపరిశుభ్రతకు కారణం..లి**

**వైరస్ సోకిన కోళ్లు నూరు శాతం కల్లింగ్ చర్యలు పూర్తి...**

**వైరస్ సోకిన షెడ్లను మూడు నెలలు మూసి ఉంచడం జరుగుతుంది..**

**రెడ్ జోన్ లో మినహా మిగతా ప్రాంతాలలో కోడి మాంసం, కోడి గుడ్లులను బాగా ఉడికించి నిరభ్యంతరంగా వినియోగించవచ్చు...**

**రాబోయే రోజుల్లో వైరస్ నివారణకు పూర్తి ముందస్తు చర్యలు చేపడతాం..**

**ఇకనుండి ప్రతి 15 రోజులకు ఒకసారి పశు సంవర్ధక శాఖ అధికారులు 50 వేల గుడ్లు కెపాసిటీ షెడ్లును తనిఖీ చేస్తారు...**

**రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్**



తణుకు: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15,పల్లె వెలుగు కోళ్ళ ఫామ్స్ లో అపరిశుభ్రత పెద్ద సమస్యగా ఉందని, పరిశు భ్రతపై ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ తెలిపారు. శనివారం రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ తొలుత ఉంగుటూరు మండలం బాదంపూడి పౌల్ట్రీ షెడ్లను పరిశీలించి అనంతరం తణుకు మండలం వేల్పూరు శ్రీ కృషా?నందం పౌల్ట్రీ షెడ్లను రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టి.దామోదర నాయుడు, జిల్లా కలెక్టర్ నాగరాణి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ కోళ్ల ఫామ్స్ లో అపరిశుభ్రత అతిపెద్ద సమస్యగా ఉందన్నారు. ఈ వైరస్ మొట్టమొదటిగా బాదంపూడి పౌల్ట్రీ ఫార్మ్స్ నుండి సమాచారం అందిందన్నారు. దీనికి కారణం పౌల్ట్రీ లిట్టర్ అన్నారు. పౌల్ట్రీలో కోళ్ల విసర్జన, చిందిన ఫీడ్, ఈకలు మిశ్రమం షేడ్స్ అడుక్కు చేరడంతో కొంగలు వంటి పక్షులు ఆకర్షణకు లోనయి, అవి ఇతర ప్రాంతాలకు వైరస్ వాహకాలుగా ఉంటాయని తెలిపారు. వాటితోపాటు పౌల్ట్రీ లో వర్కర్స్ అటు ఇటు తిరగడం ద్వారా కూడా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. పౌల్ట్రీ లిట్టర్ పై ప్రతి రోజు లైమ్ చల్లించి, నిరీ?త గడువులోపు శుభ్రం చేయించాల్సి ఉందన్నారు. పరీక్షలలో వైరస్ రుజువైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల చర్యలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరిగిందన్నారు. కొంతమంది పౌల్ట్రీ యజమానులు వైరస్ తగ్గుతుందిలే అని దాచి ఉంచడం కూడా ఇంత పెద్ద ఎత్తున వైరస్ వ్యాప్తి చెందడానికి కారణంగా ఉందన్నారు. వైరస్ సోకిన షేడ్స్ లోని కోళ్లను నూరు శాతం కల్లింగ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ షేడ్స్ ను మూడు నెలల పాటు మూసి ఉంచడం జరుగుతుందని, తనిఖీలు చేసి సర్టిఫికెట్ ఇచ్చిన తర్వాతే మళ్లీ పౌల్ట్రీ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో మూడు నెలల వరకు లోపలికి, బయటికి వెళ్లడాన్ని నిషేధించడం జరిగిందన్నారు. రెడ్ జోన్ లో మినహా మిగతా ప్రాంతాల్లో కోడి మాంసం, గుడ్లు బాగా ఉడికించి నిరభ్యంతరంగా వినియోగించవచ్చని స్పష్టం చేశారు. నాలుగు జిల్లాల్లో ఐదు ఫామ్స్ లో కోళ్లు, గ్రుడ్లు కల్లింగ్ చర్యలు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ వైరస్ మనుషులకి వ్యాప్తి చెందడం ఉండదన్నారు. ప్రతి సంవత్సరం సర్వసాధారణంగా జనవరి మాసం మధ్యలో వైరస్ కనిపిస్తున్నదని, ఇకనుండి దీనికి ముందస్తు చర్యలకు ఆదేశించినట్లు తెలిపారు. 50వేల గుడ్లు ఉత్పత్తి ఉన్న షెడ్లను పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రతి 15 రోజులకు ఒకసారి తనిఖీ చేయడానికి ఆదేశించినట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం వైరస్ నెమ్మదించిందని, వాతావరణం లో వేడి కూడా పెరగడంతో వైరస్ ఇబ్బంది తొలుగుతుందని తెలిపారు. ఈ సందరరేలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ టి.దామోదర నాయుడు, జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీకృష?, ఉన్నారు.

## అవినీతి నిర్మూలన కోసం యువత నడుంబిగించాలి

**అవినీతి నిర్మూలన జరిగితేనే దేశం పురోగతి సాధిస్తుంది**

**యూత్ ఫర్ యాంటి కరెప్షన్ సమావేశంలో వక్తల పిలుపు**



కర్నూలు పల్లె వెలుగు ..అవినీతి నిర్మూలన కోసం యువత నడుంబిగించాలని, మన దేశం పురోగతి మరియు శ్రేయస్సు సాధించాలంటే అవినీతిని నిర్మూలించాలన జరగాలని యూత్ ఫర్ యాంటి కరెప్షన్ స్టేట్ అడ్వజర్ శ్రీ కొంకతి వేణు గోపాల్ , బిసి జన సభ అధ్యక్షులు టి శేషిఫణి , రాయలసీమ విద్యార్థి జెఎసి చైర్మన్ కోనేటి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ నందు ఉన్న రాయలసీమ విద్యార్థి జెఎసి కార్యాలయంలో యూత్ ఫర్ యాంటి కరెప్షన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందరరేగా వక్తలు మాట్లాడుతూ అవినీతి అనేది ప్రభుత్వ సంస్థలపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తుందని మరియు మన ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుందన్నారు. మనమందరం అవినీతిపై పోరాడటానికి మరియు మన దేశానికి ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయడానికి కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు. సంపన్నమైన మరియు న్యాయమైన మరియు ప్రతి పౌరుడు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకోగల దేశాన్ని సృష్టించడానికి మనం కృషి చేద్దామని యువతను కోరారు. అనంతరం సంస్థ క్యాలండర్, ముందడుగు లోగో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు రమణ కుమార్, విజయ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.



# 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు




**ఆర్టీసీ 2 డిపో లో రవాణా శాఖ, ప్రజా రవాణా సంస్థ సంయుక్తంగా ముగింపు వేడుకలు,**

కర్నూలు పల్లె వెలుగు కర్నూల్ నగరంలోని ఏపీఎస్ఆర్టీసీ 2 డిపోలో 36వ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపులో భాగంగా, జిల్లా రవాణా శాఖ మరియు ప్రజా రవాణా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏపీఎస్ఆర్టీసీ 2 డిపో మేనేజర్, జిల్లా ప్రజా రవాణా అధికారి సుధారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఎస్ శాంతకుమారి, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అధికారి ఎల్ భరత్ చావన్, ఆర్టీసీ 1 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, ఆర్ ఎం ఆఫీస్ ఎం శ్రీనివాస్, కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్, నాగరాజా నాయక్ లు హాజరయ్యారు. డిటిసి ఎస్ శాంత కుమారి మరియు ఆర్టీవో ఎల్ భరత్ చావన్ లు మాట్లాడుతూ జనవరి 16 నుండి ఫిబ్రవరి 15 వరకు కొనసాగిన రోడ్డు భద్రత మాసోత్సవాల సందరరేగా రహదారి భద్రతలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు సూచనలు తెలియజేశారు. ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించి వాహనాలను నడిపి గమ్యం చేరాలని ఆమె డ్రైవర్లను కోరారు. అనంతరం కర్నూల్ ట్రాఫిక్ సిఐ మనసురుద్దీన్ మాట్లాడుతూ, డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం రాష్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని ఆయన తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు సెలోఁన్ మాట్లాడుతూ వాహనం నడపడం ఎంతో ప్రమాదకరమనీ అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు సంఘటన స్థలంలో ఉన్న ఎవరైనా సరే సహాయకుడు బాధ్యతగా అంబులెన్స్ పిలిపించి హాస్పిటల్కు తరలిం చాలన్నారు. రహదారి పైన ప్రమాదం జరిగినప్పుడు ప్రమాద బాధితులను రక్షించడంలో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి మరియు మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి, ప్రాణాంతక రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులను గోల్డెన్ అవర్ సమయంలో ఆస్పత్రి లేదా ట్రామ కేర్ సెంటర్ లకు తరలించి, తగిన చికిత్సను అందించలనారు, ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ మరియు ప్రజా రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఆర్టీసీ కి 30 సంవత్సరాలు ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉత్తమ సేవలు అందించిన డ్రైవర్లను మెమొంటోళ్లు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు మరియు ప్రశ్న పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన క్రీడో స్కూల్ విద్యార్థులను, మరియు క్రీడో స్కూల్ డైరెక్టర్ కార్తీక్ కుమార్ ను, మెమొంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమానికి సహక రించిన మదర్ తెరిసా స్వఛరేద సేవా సంస్థ అధ్యక్షురాలు దౌమని, మాజీ గ్రంధాలయం చైర్మన్ గంగాధర్ రెడ్డి లను మెమొంటోళ్లు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. కర్నూల్ ట్రాఫిక్ సిఐ మాంసూరుద్దిన్ ను శాలువాతో సత్కరించి మెమొంటోని అందించారు. ఆర్టీసీ 1,2, డిపో ల మేనేజర్లు సర్దార్ హుస్సేన్, సుధారాణిలను, డిటిసి, ఆర్టీవో మరియు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టలు శాలువాతో సత్కరించారు. డిటిసి మరియు ఆర్టీవోలను, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ల ట్రాఫిక్ సిఐ ను శాలువాలతో సత్కరించారు. డిటిసి మరియు ఆర్టీవోను మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లను శాలువాలతో సత్కరించారు. డిటిసి మరియు ఆర్టీవోలను ఆర్టీసీ 1,2 డిపోల మేనేజర్లు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత వైద్య అధికారి డాక్టర్ ఎస్ఎండి జేశన్ అహమ్మద్, ఏపీఎస్ఆర్టీసీ 1,2, డిపోల సిబ్బంది, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కే రవీంద్ర కుమార్, ఎంవి సుధాకర్ రెడ్డి, నాగరాజ నాయక్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బాబు కిషోర్, గణేష్ బాబు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుళ్లు విజయ భాస్కర్, చలపతి, హెూంగార్డులు, ఏపీఎస్ఆర్టీసీ డ్రైవర్లు, పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**5 లక్షల రూపాయల చెక్కును అందించిన ఎమ్మెల్యే**



జూపాడు బంగ్లా ఫిబ్రవరి 15 పల్లె వెలుగు ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య తెలిపారు. శనివారం మండల కేంద్రమైన జూపాడు బంగ్లా లోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తరిగోపుల గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నల్లబోతుల బాలస్వామి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే జయసూర్య చేతుల మీదుగా ఆయన సతీమణి నల్లబోతుల జయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు గిరీశ్వరరెడ్డి, జూపాడు బంగ్లా టిడిపి కన్వీనర్ , రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, నారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసీలో ఘనంగా వైద్య విజ్ఞాన సదస్సు పూర్వ విద్యార్థుల సమ్మేళనం"...




కర్నూలు పల్లె వెలుగు ....కర్నూల్ మెడికల్ కాలేజీ అంటే ఎంతో ప్రత్యేకమైన అభిమానం అని ఎందుకంటే నా రాజకీయ జీవితానికి పునాదిరాళ్లు ఇక్కడే పడ్డాయి అని మాజీ పార్లమెంటేరియన్ %ఊ% మాజీ మంత్రి యం.వి. మైసూరారెడ్డి అన్నారు. శనివారం కర్నూలు మెడికల్ కాలేజీలోని న్యూ లెక్చరర్ గ్యాలరీలో కర్నూల్ మెడికల్ కాలేజీ అల్యూమిని అసోసియేషన్ ఆర్గనైజింగ్ చైర్మన్ కుమారస్వామి రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన సదస్సు మరియు పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో ఆయన మాట్లాడుతూ 1966లో ఈ మెడికల్ కాలేజీలో వైద్య విద్యను అభ్యసించానని అప్పట్లో విద్యార్థి దశలో ఈ కాలేజీ లోనే నాయకత్వ లక్షణాలను నేర్చుకోవడం జరిగిందని హౌస్ సర్జన్ విభాగంలో జనరల్ సెక్రటరీగా పని చేయడం జరిగిందని, పేద ప్రజల ఎడల ఎలా ప్రవర్తించాలి, వారి కష్టాలు ఏంటి అన్నది ఈ మెడికల్ కాలేజీ విద్యార్థి దశలోనే నేర్చుకోవడం జరిగిందని అందుకనే రాజకీయ రంగంలో రాణించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర రిటైర్డ్ డిజిపి డాక్టర్ డిటి నాయక్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా చారిత్రకంగా పౌరాణికంగా, సంస్కృతి పరంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని కర్నూలు మెడికల్ కాలేజీలో చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో రాణించడం ఇటీవల డాక్టర్ నాగేశ్వర రావ్ గారికి పద్మ విభూషణ్ అవార్డు రావడం రాజకీయ రంగంలో, ప్రభుత్వ రంగంలో ఉన్నత స్థాయిలో పదవులు అలరించడం జరిగిందని ఇక్కడి ప్రజలు కూడా ఎంతో సౌమ్యులని ఏ విషయం అయినా ఓపెన్ గా మాట్లాడుతారని అన్నారు.. అమెరికాలో స్థిరపడిన డాక్టర్ పి గురు రాజా గారు మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీలో వైద్య విద్యతోపాటు వ్యక్తిత్వ విషయంలో ఎంతో నేర్చుకున్నానని, మానవత్వం అంటే ఏంటో ఇక్కడ పేద ప్రజలకు సేవలందించడం ద్వారా అర్థమైందని అన్నారు. కేఎంసి వైద్య విద్యలో స్నేహితుల ద్వారా ఎంతో నేర్చుకోవడం జరిగిందని అందువల్లనే కర్నూలు మెడికల్ కాలేజ్ ని ఎప్పటికీ మరువలేమని అమెరికాలో సైతం ప్రజలకు సేవలు అందిస్తున్నామంటే ఇక్కడ నేర్చుకున్న మానవత్వ విలువలేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ రిజిస్టర్ డాక్టర్ ఐ రమేష్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ విక్రమసింహారెడ్డి డాక్టర్ నరసింహులు డాక్టర్ మహేశ్వర్ రెడ్డి డాక్టర్ బాల మద్దయ్య, డాక్టర్ సి ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ గోవిందరెడ్డి, అమెరికా లో స్థిర పడిన డా.సదా శివ రెడ్డి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శాంతి కల వివిధ ప్రదేశాల నుంచి దాదాపు 800 మంది పైగా పూర్వ విద్యార్థులు ఈ సదస్సుకు హాజరు కావడం జరిగింది.

## డోన్ ప్రభుత్వ వైద్యశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం

**ఆసుపత్రి సూపరిండెంట్ : డాక్టర్ హానీఫ్**



పల్లె వెలుగు ఫిబ్రవరి 15 డోన్ ప్రభుత్వ వైద్యశాలలో సూపరిండెంట్ ఆధ్వర్యంలో భాగంగా స్వఛ్ ఆంధ్ర పొడి చెత్త, తడి చెత్త ఎలా చెయ్యాలో అవగాహన కల్పించారు. దానివలన ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో తెలియజేశారు. ఆసుపత్రి ఆవరణలో ఉన్న చెత్తను శుభ్రపరచినట్లు తెలిపారు. స్వఛ్ ఆస్పత్రి కోసం అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఆస్పత్రి పలు విభాగాలలో శుభ్రంగా ఉన్నప్పుడే వ్యక్తుల ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. ప్రతి ఒక్క వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్డెంట్ నాగరాణి, డాక్టర్లు కళ్యాణ్ బాబు, సుకుమార్, శశి కుమార్, మాధవి మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేల రూపాయలు వసూలు చేస్తున్న చోద్యం చూస్తున్న విద్యాధికారులు

**ఎన్ ఎస్ యు ఐ తెలుగు విజయ్ కుమార్**

**విద్యార్థుల డబ్బులతో సంజో స్కూల్ అన్యువల్ డే సంబరాలు**

డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 15 పట్టణంలో సాంజో స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డోన్ డిప్యూటీ డిఇఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి అనంతరం వారు మాట్లాడుతూ సాంజో స్కూల్ వార్షిక రోజును జరుపుకోవడం చాలా ఆనంద విషయమే అయితే స్కూల్ మేనేజ్మెంట్ ప్రతి పిల్లవాని కాడ 100 రూపాయలు చొప్పున వసూలు చేయడం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థుల కాడ ఒకటవ తరగతి నుంచి మొదలుకొని పదవ తరగతి వరకు 1000 రూపాయలు ఆపై వసూలు చేయడం, సబ్ కోర్టు జడ్జి కంటే మండల అధికారిని ముఖ్యఅతిథిగా గుర్తించక పోవడం వారి చదువులు ఏ విధంగా ఉన్నాయో అర్థం అవుతుందని, వారు పట్టిన కుందేలుకు రెండే కాళ్లు అన్నట్టు పాఠశాల యజమాన్యం వ్యవహరించడం, డోన్ లోని డిప్యూటీ డీఈవో ని ఆహ్వానించకపోవడం. ఈ సమస్త ఎన్నో సేవా దృక్పథంతో ఎంతో మంది విద్యార్థులకు మేలు చేయాలని పేద విద్యార్థులకు తక్కువ ఫీజులతో విద్యను ఇప్పించాలని సంకల్పంతో ఏర్పాటు చేయబడిన సంస్థ అయితే మరి డోన్ లో మాత్రం దానికి విరుద్ధంగా స్కూల్లో పుస్తకాలు అమ్మకూడదని ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులకు పుస్తకాలను అమ్మే కాంట్రాక్టు ఇచ్చి పిల్లల తల్లిదండ్రుల నుంచి వేలకు వేల రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని మరి వార్షికోత్సవ పేరుతో విద్యార్థులతో వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అయితే ప్రైవేట్ పుస్తకాలనుఅమ్ముకుంటున్నారని విద్యాధికారులకు చెప్పినా కూడా వారి పట్ల ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా ఆశ్చర్యానికి గురిచేస్తుందని వారు అన్నారు. చట్టాలను నియమాలను ఉల్లంఘించి పాఠశాలల్లో ప్రైవేట్ పుస్తకాలను నోటుబుక్స్ ను అమ్మకుండా మరి ఇప్పటికైనా విద్యాధికారులు ఇటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో విద్యాధికారులపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని వారు తెలియజేశారు.



## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలి...

వెలుగోడు ఫిబ్రవరి 15 పల్లె వెలుగు : వెలుగోడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు స్వర? ఆంధ్ర - స్వఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయంలోని గదులను మరియు కార్యాలయ పరిసరాలను వెలుగోడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ రెడ్డి స్వయంగా పాల్గొని, విస్తరణ అధికారి, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తో కలిసి శుభ్రం చేయించడం జరిగినది. స్వఛ్ ఆంధ్ర స్వర? ఆంధ్ర యొక్క ప్రాధాన్యతను వివరించి అందరూ కూడా శుభ్రతను పాటించవలసిందిగా తెలియజేసినారు



## జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని(డి.టి.సి) పరిశీలించిన ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్

కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 15: పల్లె వెలుగు నగర శివార్లలోని పోలీస్ శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) జిల్లా ఎస్.పి శ్రీ ఈ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు శనివారం సందర్శించారు. శిక్షణ పొందుతున్న కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్.ఐ స్థాయి సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. నిరంతరం వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుకు సీనియర్ పోలీస్ అధికారులు, ఆయా రంగాల్లో లబ్దప్రతిష్టులైన ఫ్యాకల్టీతో ఇస్తున్న ట్రైనింగ్ క్లాసెస్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా, ఓదార్పు తో మాట్లాడి వారికి సాంత్వన కల్పించేలా వ్యవహరించాలని ఆదేశించారు. అనంతరం డి.టి.సి లోని కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపల్ కార్యాలయం, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్, బ్యారక్ లను పరిశీలించారు. సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, పరిశీలించి పరిష్కరిస్తామని డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి లకు సూచించారు. ఈ సందర్భంగా శిక్షణా కేంద్రంలో జిల్లా ఎస్.పి గారు ఎర్ర చందనం మొక్కను నాటారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్.పి అబ్దుల్ కరీం, ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి, ఆర్.ఐ శివరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.



# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి







## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15. పల్లె వెలుగు:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర? ఆంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై నంద్యాల జిల్లాను స్వఛ్ఛతే జిల్లాగా రూపొందించేందుకు తమ వంతు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం ఉదయం మహానంది మండలం గాజులపల్లి, అయ్యలూరు గ్రామాలలో, మధ్యాహ్నం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర? ఆంధ్ర - స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో పాల్గొన్నారు. పాణ్యం మండలం భూపనపాడు గ్రామంలో జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మహానంది మండలం గాజులపల్లి, అయ్యలూరు గ్రామాల్లో స్వఛ్ఛఆంధ్ర - స్వరా?ంధ్ర కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా పారిశుద్ధ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, పబ్లిక్ స్థలాలలో ముమ్మర పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించారు. కలెక్టర్ తో పాటు అన్ని స్థాయిల అధికారులు, ప్రజలు స్వఛ్ఛతే కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతూ, దేశంలో అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర? ఆంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఈ క్రమంలో ప్రతినెలా మూడో శనివారం 'స్వఛ్ఛఆంధ్ర-స్వఛ్ఛదివస్' కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా నెల కొకటి చొప్పున 12మాసాలకు 12 అంశాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫిబ్రవరి మాసంలో "వనరు-మూల వనరు" అంశంతో స్వఛ్ఛ కార్యక్రమాలను పాటిస్తున్నామన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాఆంధ్ర కార్యక్రమం

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ప్రతి మూడవ శని వారం



**పల్లె వెలుగు ఫిబ్రవరి 15** స్వఛ్ఛ ఆంధ్ర - స్వర? ఆంధ్ర కార్యక్రమంను డోన్ పట్టణం, పాత పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే స్వఛ్ఛఆంధ్ర -స్వర? ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. మనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందువలన మన ఇంటిలో, మన చుట్టుప్రక్కల ఉన్న చెత్త ను మూడు రకాలుగా విభజించి, ఆకుపచ్చ, నీలం, ఎరుపు రంగు డబ్బాలలో తడిచెత్త, పొడిచెత్త, ప్రమాద వస్తువులతో కూడిన చెత్తలను వేరుచేసి, మునిసిపాలిటీ వారి చెత్తబండిలో వేయాలని తెల్పడమైనది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకటరమణ, బాబు, సుబాన్, వెంకట లక్ష్మీ, లక్ష్మీ కాంత రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సుబ్బారాయుడు, సురేష్, రాధ, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, జయసుబ్బరాయుడు , శివన్న, ఆదినారాయణ, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి,భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్ రావు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణము



**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 15** మాఘ బహుళ చవితిలు నేడు 16న ఉదయం నవ గ్రహజపములు విగ్రహాకు అభిషేకములు, కలశరాధన, మధ్యాహ్నం 12:30లకు మహా గంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగము, సాయంత్రం ఐదు గంటలకు మహా స్నాపానము 108 కలశములతో విగ్రహములకు అభిషేకము, తదుపరి జలాధి వాసము, అనంతరం శయుధీ వాసము దీక్ష హెూమం బహుళ పంచమీలు 17వ తేదీ సోమవారం ఉదయం విగ్రములకు అభిషేకములు కలశరాధన, ఉదయం 819 నిమిషాలకు మీన లగ్న శుభ పుష్కరాంశము నందు యంత్ర స్థాపన మరియు అన్ని విగ్రహములకు ప్రతిష్ట జరుగును. అదే రోజు 9 గంటల 30 నిమిషాలకు శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణము జరుగును అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు స్వామివారికి ప్రసాదం అన్న వితరణ కార్యక్రమం జరుగును

# తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను విడివిడిగా వేరు చేయండి

### -కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15. పల్లె వెలుగు** :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర? ఆంధ్ర స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములై పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సిబ్బందిని ఆదేశించారు. శనివారం మధ్యాహ్న సమయంలో నంద్యాల పట్టణం కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర? ఆంధ్ర - స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ లు పాల్గొన్నారు.డిఆర్ఓ రామునాయక్, ఏఓ రవికుమార్, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది...పాల్గొన్న వారందరి చేత స్వఛ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్ మొదలుకొని అన్ని సెక్షన్ల గదులను పరిశుభ్రం చేయడంతో పాటు కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు విడివిడిగా వేరు చేయడం ముఖ్యమన్నారు. ఇందులో భాగంగా ఆకుపచ్చ డస్ట్ బిన్ లో తడి చెత్తను, నీలం రంగు డస్ట్ బిన్ లో పొడి చెత్తను, ఎరుపు రంగు డస్ట్ బిన్ లో ప్రమాదకర, రసాయనిక వ్యర్థాలను వేసి... చెత్త సేకరణకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని సూచించారు. పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజలందరూ దీనిని తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలని కోరారు. నంద్యాల జిల్లాను స్వఛ్ఛజిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.



# రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి

### ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి



**మహానంది ఫిబ్రవరి 15 పల్లె వెలుగు :-** వాహనాదారులు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని మహానంది ఎస్ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం సాయంత్రం మహానంది మండలం తమ్మడపల్లె గ్రామ సమీపంలోని సూర్యనంది ఆర్చ్ దగ్గర వాహనాల తనిఖీలు నిర్వహించారు.లైసెన్సులు,సరియైన ధ్రువపత్రాలు లేని వాహనదారులకు జరిమాన విధించారు.ఆయన మాట్లాడుతూ వాహనదారులు లైసెన్సులు,ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు.ద్విచక్ర వాహనాదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆరోగ్య ఉపకేంద్రం కోసం స్థల పరిశీలన



**కొత్తపల్లి పల్లె వెలుగు** మండలంలోని శివపురం చెంచుగూడెంలో చెంచులకు గూడెంలోనే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆరోగ్య ఉపకేంద్రం మంజూరు కావడంతో స్థలాన్ని పరిశీలించినట్లు ఆత్మకూరు ఆర్డీవో నాగజ్యోతి శనివారం తహసిల్దార్ ఉమా రాణితో కలిసి శివపురం చెంచుగూడెంలో ఆరోగ్య స్థలాన్ని పరిశీలించడం చారు. అనంతరం వారు మాట్లాడుతూ శివపురం చెంచుగూడెంలో ఉన్న చెంచులకు వైద్య సేవలు అందించేందుకు పర్టిక్యూలర్లీ వర్నుండబుల్ ట్రైబల్ గ్రూప్స్(పీవీటీజీ) మిషన్ నుంచి కంజర్వేషన్ కమ్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్(సీసీడీపీ) కేంద్ర ప్రభుత్వ నిధులు సుమారు 55 లక్షల రూపాయాలతో సబ్ సెంటర్ మంజూరు చేసింది అన్నారు. ఇందులో భాగంగానే సబ్ సెంటర్ కు కావలసిన స్థలాన్ని పరిశీలించామన్నారు. దాతలు ఎవరైనా ఉంటే చెంచుగూడెం సమీపంలో స్థలాన్ని ఇవ్వాలని కోరారు. అలాగే అక్కడే ఉన్న ఫారెస్ట్ భూమిని కూడా పరిశీలించడం జరిగింది అన్నారు. ఈ స్థల పరిశీలన నివేదికలను జిల్లా ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. అదేవిధంగా శివపురం గ్రామ శివారులో పెట్రోల్ బంకు నిర్మాణాన్ని పరిశీలించామన్నారు. ల్యాండ్ కన్వర్షన్ పత్రాలను, ఇతర ద ృవపత్రాలను పరిశీలించామన్నారు. ఈమె వెంట డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న, పెట్రోల్ బంక్ నిర్వాహకులు లింగస్వామి గౌడ్, పలు శాఖల అధికారులు ఉన్నారు.

# స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్రపై చిత్రలేఖనం



**వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర?ఆంధ్ర, స్వఛ్ఛతేంధ్ర కార్యక్రమంపై స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు చిత్రలేఖనం ద్వారా అవగాహన నిర్వహించినట్లు డ్రాయింగ్ మాస్టర్ వెంకట సురేష్ తెలిపారు. తరగతి గదులు, పాఠశాల ఆవరణ, పరిసరాల పరిశుభ్రత, మొక్కలు పెంపకం, నీటి సరఫరా, ప్లాస్టిక్ నిషేధం తదితర అంశాలపై విద్యార్థులు చిత్రలేఖనం వేశారు. వీరి పట్ల పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అలాగే డ్రాయింగ్ మాస్టర్ ని ప్రోత్సాహించారు.

# శ్రీ మద్దులేటీ స్వామి ఆదాయం 4 లక్షల 6 వేల 790 రూపాయలు.





**బేతంచెర్ల ఫిబ్రవరి 15పల్లె వెలుగు** బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం పరిధిలో వెలసి ఉన్న ప్రముఖ వైష?వ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దిలేటి లక్ష్మీ నరసింహస్వామి దేవ స్థానమునము లో కొలువై ఉన్న శ్రీ ఘన మద్దిలేటి స్వామి, మహా లక్ష్మమ్మ అమ్మవారిని సుదూర ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. భక్తులువేకువ జామునుండే పుణ్య స్నానాలు ఆచరించి వారి వారి మొక్కులు చెల్లించుకున్నారు గండ దీపాలు, పుట్టు వెంట్రుకలు, తలనీలాల వంటి మొక్కులు సమర్పించుకున్నారు.తద్వారా శ్రీ స్వామివారి సేవ టికెట్లు, లడ్డు ప్రసాదములు, రూముల బాడుగలు మొదలగు వాటి ద్వారా ఈ శని వారం శ్రీ మద్దిలేటి స్వామి వారికి 4 లక్షల 6 వేల 790 రూపాయలు ఆదాయం సమకూరిందని ఉపకమిషనర్, శ్రీ మద్దిలేటి స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు.

# గ్రామ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో స్వర్ణఆంధ్ర స్వచ్ఛఆంధ్ర



**బనగానపల్లె ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్వర? ఆంధ్ర స్వఛ్ఛఆంధ్ర కార్యక్రమమునకు గ్రామ పంచాయతీల వారీగా ప్రత్యేక అధికారులుగా నియమింపబడిన ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాలలో స్వరా?ంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందరరేగా ఎంపీడీవో రమణయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా నియమింపబడిన అధికారులు ప్రతి నెలలో మూడవ శనివారము ఆయా గ్రామాలకు వెళ్లి స్వరా?ంధ్ర స్వఛరేద కార్యక్రమంలో పాల్గొనాలని ఉన్నత అధికారులు ఆదేశించినట్లు తెలిపారు.

# పరిశుభ్రతను పాటించాలి.



**కొత్తపల్లి: పల్లె వెలుగు** గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని తహసిల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, సర్పంచు లక్ష్మీదేవిలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లి, దుద్యాల గ్రామాల స్వఛ్ఛఆంధ్ర - స్వఛ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలందరూ తప్పకుండా పరిసరాల పరిశుభ్రతను బాధ్యతగా తీసుకొని చెత్త లేకుండా చేయాలి అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థ పదార్థాలు చెత్త వెయ్యరాదు అన్నారు. వ్యర్థ పదార్థాలకు ఒకచోట తడి, పొడి చెత్త మరోచోట వేసే విధంగా ప్రత్యేక డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయాలి అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించి బస్టాండు సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహ ముందు ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా అన్ని గ్రామ సచివాలయాలోని సిబ్బంది గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలు గ్రామాల్లో ఉన్న సర్పంచులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# రోడ్డు బద్రతపై విద్యార్థులకు అవగాహన

### - నిభందనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చు

### - ఎస్సై తిరుపాల్ నాయక్

**వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 15:** రోడ్డు బధ్రతపై విద్యార్థులకు వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ అవగాహన కల్పించారు. శనివారం స్థానిక ఆయా కళాశాలల్లో రోడ్డు బధ్రత నిభందనలు, పలు అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్ట్ ఉపయోగించక పోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తున్న డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతో పాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. రోడ్డు బధ్రత నిభందనలు పాటిస్తే ప్రమాదాలు నివారించ వచ్చుని, ప్రతి ఒక్కరూ నిభందనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మద్దులేటయ్యలో స్వచ్ఛఆంధ్ర

**బేతంచెర్ల ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** దేవాదాయ శాఖ కమీషనర్, విజయవాడ వారి ఉత్తర్వులు మేరకు శ్రీ మద్దిలేటి నరసింహ స్వామివారి దేవస్థానం నందు నిర్వహించిన "స్వఛ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా దేవస్థాన పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడమైనది. కార్యక్రమంలో ఉప కమీషనర్ %ఁ% శ్రీమద్దులేటీ స్వామి దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# స్వచ్ఛత మానవాళి మనుగడకు సూచిక

### - ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వర్ణఆంధ్ర, స్వచ్ఛఆంధ్ర



**వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 15 :** స్వఛతే మానవాళి మనుగడకు, మనో వికాసానికి ప్రధమ సూచిక అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంఛార్జి ప్రిన్సిపాల్ సుధాకర్ వెల్లడించారు. శనివారం కళాశాలలో స్వర?ఆంధ్ర, స్వఛతేంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రత, ఇతర స్వఛతే కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేశ్వరమ్మ, నాగలక్ష్మిదేవి, శ్రీకాంత్ రెడ్డి, అరవింద్, రాజారెడ్డి, కేశమ్మ, ప్రసాద్, రేష్మ, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర పాల్గొన్నారు.

# స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛదివాస్" కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15.పల్లె వెలుగు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని ఎన్టీఆర్ షాదీ ఖానా నందు "స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛ దివాస్" కార్యక్రమానికి మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం "స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛ దివాస్" కార్యక్రమంను నిర్వహిస్తుందని. చెత్త కుప్పలు లేని సమాజం కోసం అందరమూ కృషి చేయాలన్నారు. పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలని సూచించారు."స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛ దివాస్" సాధనలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి ఫరూక్ కోరారు . గత వైసీపీ ప్రభుత్వం చెత్తకు కూడా పన్నులు వసూలు చేసిందని, చెత్త పన్ను కట్టని వారిని ఇబ్బందులకు గురి చేసిందని మండిపడ్డారు..అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సి.ఎం చంద్రబాబు చెత్త పన్ను ను రద్దు చేయడంతో పాటు, ప్రభుత్వమే అధికారికంగా నెలలో ఒక్క రోజు చెత్తలను తొలగించే కార్యక్రమాలను చేపడుతుందన్నారు... ఇక రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందు కు ప్రభుత్వం చేపడుతున్న స్వఛ్ఛ ఆంధ్ర, స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. అనంతరం స్వఛ్ఛ ఆంధ్ర - స్వఛ్ఛ దివస్ కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను మంత్రి ఫరూక్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , ఎన్టీఆర్ షాది ఖానా చైర్మన్ అక్బర్ బాషా , కౌన్సిలర్లు నాగార్జున , పురంధర్ కుమార్ మరియు టిడిపి నాయకులు , మున్సిపల్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి....
## ఇన్చార్జ్ ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం.



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 15 పల్లె వెలుగు : 0-6 వయస్సు కలిగిన చిన్నారులకు నూతన ఆధార్ కార్డుల కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో 0 నుండి 6 సంవత్సరాల వయస్సు కలిగిన చిన్నారులకు నూతన ఆధార్ కార్డులను పొందేందుకు ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈనెల 18 ,19 ,20, 21 తేదీలలో కోటకొండ, శ్రీరంగాపురం, చిత్రేనిపల్లె, ఆలమూరు గ్రామ సచివాలయాలలో ఆధార్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు దండోరా రూపంలో లేదా సమావేశాల ద్వారా కానీ సమాచారాన్ని తెలియజేయాలన్నారు. ప్రత్యేక ఆధార్ క్యాంపులకు అంగన్వాడి కార్యకర్తలు తప్పకుండా తల్లిదండ్రులకు తెలియజేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా దోహదపడాలని ఆయన తెలిపారు.

# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమం...



వెలుగోడు ఫిబ్రవరి 15 పల్లె వెలుగు : వెలుగోడు పట్టణంలో స్వర? ఆంధ్ర స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమం ర్యాలీలో వెలుగోడు మండల ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి మరియు తహసిల్దార్ శ్రీనివాసులు పాల్గొనడం జరిగినది. వెలుగోడు పట్టణంలోని ప్రధాన ప్రదేశాలలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూమనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అందువలన మన ఇంటిలో, మన చుట్టుప్రక్కల ఉన్న చెత్త ను మూడు రకాలుగా విభజించి, ఆకుపచ్చ, నీలం, ఎరుపు రంగు డబ్బాల్లో తడిచెత్త, పొడిచెత్త, ప్రమాద వస్తువులతో కూడిన చెత్తలను వేరుచేసి, మునిసిపాలిటీ వారి చెత్తబండిలో వేయాలని తెల్పడమైనది. వారితోపాటు ఖలీల్ ఖాన్ గ్రామ సర్పంచ్ జైపాల్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**భూ రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి.**

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**స్వఛ్ఛదివస్ లో రోడ్లు శుభ్రం చేసిన ఎమ్మెల్యే**

**ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా వేదిక**

**నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య**



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 15 .పల్లె వెలుగు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలో ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వఛ్ఛతే దివస్ లో భాగంగా క్వార్టర్స్ లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ఎమ్మెల్యే చీపురు పట్టి రహదారులు శుభ్రం చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. అనంతరం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరయ్యారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుంచి అర్జీ స్వీకరించారు. అర్జీలపై పూర్తిస్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వృద్ధాప్య, వితంతు పెన్షన్, గృహ నిర్మాణం, తదితర సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు మొత్తం 84 అర్జీలు వచ్చాయని. స్పందించిన ఎమ్మెల్యే త్వరత గతిన దరఖాస్తులను పరిశీలించి వారికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలను పరిష్కారించేందుకు ప్రజావేదిక ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు. గ్రామస్థాయిలో వీఆర్వోలు ,పంచాయతీ కార్యదర్శులు చేసిన తప్పుల వల్ల మండల స్థాయి అధికారులకు చెడ్డ పేరు వస్తుందని మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల చెందిన అధికారులు కలసికట్టుగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. కేసీ కాల్వ రైతంగానికి నీరు పుష్కలంగా అందుతుందని త్వరలో కేసీ కాలువ ఫీడర్ ఛానల్ మొదలు పెడతామని తెలిపారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష?, వివిధ ప్రభుత్వ శాఖల చెందిన అధికారులు టిడిపి సీనియర్ నాయకులు గిరీశ్వర్ రెడ్డి ,రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ , గ్రామ సర్పంచ్ బాలన్న తుడిచెర్ల గ్రామ సర్పంచ్ బాల మద్దిలేటి ,టిడిపి నాయకులు జంగాల పెద్దన్న, రవి కుమార్ యాదవ్, బాబు, జూపాడు బంగ్లా, లింగాపురం, పోతులపాడు గ్రామాల మాజీ సర్పంచ్ లు సుధాకర్, వేణుగోపాల్ రెడ్డి ,రవికాంత్ , మండల టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, పిక్కిలి శ్రీనివాసులు, శాలు , రాముడు , శేఖర్ గౌడ్ , స్వామన్న, మన్సూర్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయాల కార్యదర్శుల మధ్య వాగ్వాదం



రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 15 పల్లె వెలుగు మండల కేంద్రంలోని మొదటి గ్రామ సచివాలయంలో శనివారం గ్రామ సచివాలయాల కార్యదర్శుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని మొదటి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి సుబ్బారావుకు డి డి వో గా ఉన్నతాధికారులు బాధ్యతలను అప్పజెప్పారు. దీంతో ఆయన 2,3 వ సచివాలయాలలో సిబ్బంది విధులపై పరివేక్షణ చేస్తున్నారు. ఇందులో భాగంగానే 3 వ సచివాలయ కార్యదర్శి మల్లికార్జున రెడ్డికి ఆయన పరిధిలో ఉన్నటువంటి ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. ఇందుకు ఇంటి పన్నుల వసూలు పై నిర్లక్ష్యం వహిస్తున్నారన్న దానిపై ఉన్నతాధికారులకు మల్లికార్జున రెడ్డి పై ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా సచివాలయ విధులకు సంబంధించిన లాగిన్ నుండి తొలగించడంతో ఆగ్రహించిన కార్యదర్శి మల్లికార్జున రెడ్డి తనను ఎందుకు లాగిన్ నుండి తొలగించారని వాగ్వాదానికి దిగారు. దీంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి కార్యదర్శి సుబ్బారావును దురాషలాడినట్లు డిడిఓ సుబ్బారావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు డిడిఓ సుబ్బారావు తెలిపారు.

# వై.యస్.ఆర్ నగర్ రోడ్డు పనులు ప్రారంభం



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15. .పల్లె వెలుగు :నంద్యాల జిల్లా స్థానిక 38వ వార్డు వై.యస్. ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు ఫరూక్ ఇటీవల రోడ్డు పనిని భూమి పూజ చేశారు.భూమి పూజ చేసిన 15 రోజుల్లోనే వేగంగా రోడ్డు పనిని ప్రారంభించారు.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం అధికారం వచ్చిన కొద్దీ రోజుల లోపే వార్డు నందు దాదాపు 2కోట్ల రూపాయలతో రోడ్లు మరియు డ్రైనేజి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు రోడ్డు పనులని దగ్గర ఉండి పరిశీలించారు.అంతేకాక ఇసుక,కంకర,సిమెంట్ వంటివి నాసిరకంగా కాకుండా తగిన మోతాదులో వాడాలని కాంట్రాక్టర్ కి సూచించారు. న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అద్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ప్రజలు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ మండ్ల గుర్రప్ప,సచివాలయ సిబ్బంది,జాఫర్,రమణ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్లస్టర్ కాంప్లెక్స్ క్లోజింగ్ అటెండెన్స్ లాక్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## యూటీఎఫ్

ప్యాపిలి, ఫిబ్రవరి 15.పల్లె వెలుగు : ప్రస్తుతం నిర్వహిస్తున్న క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల క్లోజింగ్ టైం ఐదు గంటలకే ఉన్నప్పటికీ 5:30 వరకు అటెండెన్స్ పడకుండా లాక్ చేయడానికి %ఖుఖీ% గా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాము .గ్రామీణ ప్రాంతాల్లో సుదూర ప్రాంతాల్లో హాజరైన ఉపాధ్యాయులు ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు బస్సు సౌకర్యం లేనటువంటి ప్రాంతాల్లో దీరకాలిక వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ ఉపాధ్యాయులకి ఇది ఎంతో ఇబ్బంది కలిగించే ప్రమాదం ఉందనిఉదయం ఎప్పుడో ఐదు గంటలకి ఇంటిలో బయలుదేరినప్పుడు ఫోన్ చార్జింగ్ పెట్టి ఉంటారు సాయంత్రం 6 గంటలైనా అటెండెన్స్ తీసుకోకపోతే ఫోన్లో చార్జింగ్ కూడా ఉండే అవకాశం లేదు అలాంటప్పుడు ఎలా అటెండెన్స్ వేయడానికి ఎలా వీలవుతుంది ఇది చాలా దారుణం ,ఉపాధ్యాయులు రాత్రికి ఎప్పుడో గాని ఇంటికి చేరే పరిస్థితి లేదు ఇంతటి దారుణాన్ని ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం అధికారులు చూపించడం సమంజసం కాదని యూటీఎఫ్ గా తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సమయాన్ని మార్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పాఠశాల సమయం నాలుగు గంటలకే ముగించాల్సి ఉండగా కాంప్లెక్స్ మీటింగ్ పేరుతో ఐదు గంటల వరకు పెంచడమే కాకుండా ఐదున్నర గంటల వరకు అటెండెన్స్ పడకుండా చేయడం అమానుషమని కావున వెంటనే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల సమయాన్ని నాలుగు గంటల వరకే కుదించి మొత్తం ఒక రోజు ఉండేలా చర్యలు చేపట్టాలని ఇలాంటి నిర?యాల్ని తప్పుపడుతూ తక్షణమే నిర?యాన్ని ఉపసంహరించుకోవాలని యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# గాజులపల్లిలో అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం



మహానంది ఫిబ్రవరి 15 పల్లె వెలుగు పరిసరాల అపరిశుభ్రతపై నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో స్వఛ్ఛ ఆంధ్ర- స్వఛ్ఛ దివస్ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని,నంద్యాల- గిద్దలూరు జాతీయ రహదారిలో చెత్తను శుభ్రం చేశారు.అనంతరం నంద్యాల-గిద్దలూరు జాతీయ రహదారిలో దుకాణాదారులు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.దుకాణాదారులు చెత్తను ఇష్టారీతిన పడేస్తే షాపులు సీజ్ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.చెత్తను ప్రజలు ఇష్టానుసారంగా వేయడంతో అధికారులను మందలించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అధికారులు దీనిపై దృష్టి సారించాలని సూచించారు.అలాగే గ్రామ పరిధిలోని పద్మ శివ దాబా వద్ద టీ తాగే ప్రాంతం,పరిసర ప్రాంతాల అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి,లక్ష రూపాయలు జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.రమాదేవి,మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష?,ఈఓఆర్డి నాగేంద్రుడు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్,సర్పంచ్ చంటి,వీఆర్వో జేజి బాబు, పంచాయతీ కార్యదర్శి ఇరానీ,టిడిపి నేతలు శశికళ కొండారెడ్డి,ఉమామహేశ్వర్ రెడ్డి,రవిస్వామి,నాగేశ్వరరావు, అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

# స్వచ్ఛ నందికొట్కూర్ గా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి.

## కమిషనర్ ఎస్ బేబీ.

నందికొట్కూరు ఫిబ్రవరి 15 పల్లె వెలుగు నందికొట్కూరు పట్టణాన్ని చెత్త రహిత పట్టణముగా స్వఛ్ఛ నందికొట్కూరు గా చేసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు అవసరమయ్యే స్వఛ్ఛతే కార్యక్రమాల్లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ అన్నారు శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛదివస్ కార్యక్రమమును మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులచే స్వఛ్ఛతే పైన పరిసరాల పరిశుభ్రత పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌన్సిలర్ చిన్న రాజు మాట్లాడుతూ స్వఛ్ఛతే అనునది ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని పట్టణ స్వఛ్ఛతేకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమం ద్వారా పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత వాటి ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు దరి చేరమన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఎంతో శ్రమపడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే నిర్లక్ష్యంగా కొందరు చెత్తాచెదారాన్ని మరియు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను కాలువల్లో విచ్చలవిడిగా వేయడం జరుగుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రత మన విధి ఒక బాధ్యత అన్నారు. ఆ బాధ్యతను మరవకుండా పట్టణ స్వఛ్ఛతేకు పట్టణ ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ కార్మికులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు చెత్త బుట్టలో వేసి సహకరించాలన్నారు. స్వఛ్ఛ నందికొట్కూరుగా తీర్చేదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రజిని కుమార్ రెడ్డి పి రమేష్, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం ఫిబ్రవరి 15 పల్లె వెలుగు దేవస్థానము నిర్వహిస్తున్న దర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా). ఈ రోజు (15.02.2020) లాస్యం స్కూల్ ఆఫ్ కూచిపూడి, బెంగుళూరు, కరా?టక బారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో వినాయకత్వం శివాష్టకం అర?హరీశ్వరస్తోత్రం, అంబా పరాకు, శివాష్టకం, శంకరా శ్రీగిరివాసా తరితర గీతాలకు, అష్టకాలకు శ్రీలాస్య, హారిక, తేజస్విని తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. రెండవ కార్యక్రమములో భాగంగా శ్రీ రాధావాసుదేష్ ఎం. ఎస్.ఎస్. కళాక్షేత్రం నరసరావుపేట, పల్నాడజిల్లా వారిచే సంప్రదాయ వృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, శివోహం, మార్కండేయ చరితం, శివ శివ శంకగా చితర గీతాలకు వర్శిణి, కీర్తిర, చైత, శర్వాణి తదితరులు సృశ్యప్రదర్శన చేయనున్నారు. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# రోడ్డు భద్రత నియమాల పై అవగాహన సదస్సు

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 14 . పల్లె వెలుగు :రోడ్డు భద్రతా మాసోత్సవాలు లో భాగంగా ఈ రోజు మన నంద్యాల జిల్లాలోని అన్ని డిపోలకి చెందిన హైవే ఏక్సిడెంట్ ఫ్రీ సర్వీస్ కలిగిన డ్రైవర్స్ ని అభినందిస్తూ వారిని సన్మానించటం చేయటం జరిగింది. ఈ అభినందన కార్యక్రమం డీపీతో రజియా సుల్తానా ఆధ్వర్యంలో నంద్యాల డిపో గ్యారేజ్ నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు, నంద్యాల జిల్లా అర్ టి ఓ ఐశ్వర్య రెడ్డి, నంద్యాల జిల్లా ట్రాఫిక్ సి ఐ మల్లికార్జున గుప్తా , స్టాండింగ్ కౌన్సెల్ రమేష్ , ఎంవిఐ శ్రీకాంత్ హాజరై డ్రైవర్ లకు ప్రమాదాలు జరగకుండా, రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘించకుండా తగు జాగ్రత్తలు మరియు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నంద్యాల జిల్లా యందు గల ఏడు డిపో లకు చెందిన 24 మంది ప్రమాద రహిత డ్రైవర్ లకు నగదు ప్రోత్సహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నంద్యాల జిల్లా యందు గల ఏడు డిపో ల డిపో మేనేజర్ వారు హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో నంద్యాల డిపో ట్రాఫిక్ సూపర్ వైజర్ లు, ఉద్యోగులు, సుమారు 150 మంది పాల్గొన్నారు. అంతే కాక నంద్యాల గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ స్కూల్ కి సంబంధించి ఎస్సే రైటింగ్ కంపెటిషన్ లో ఉత్తీరు?లైన ముగ్గురు విద్యార్థినులకు బహుమతులు ఇవ్వడం అయినది.



# ఆళ్లగడ్డ ను సుందరం గా మారుస్తా..

**-ఎన్నికల హామీలు అన్ని నెరవేరుస్తా**
**కాలనీ చుట్టూ ప్రహరీ గోడ కట్టిస్తా**
**నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాంలి**
**ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ**

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** ఆళ్లగడ్డకు ఏమేమి కావాలో అన్ని తెలుసుకొని త్వరలో ఆళ్లగడ్డను అతి సుందరంగా మారుస్తానని, అలాగే ఎన్నికలలో యిచ్చిన హామీలు అన్ని నెరవేరుస్తానని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణం లోని టిడ్కో గ ృహల సముదాయ ప్రాంతం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వఛ్ఛ ఆంధ్రా కార్యక్రమం లో పాల్గొని టిడ్కో గ ృహాల్లో నివసిస్తున్న వారికీ తడి చెత్త పొడి చెత్త బయట పడేయకుండా విడివిడిగా సంబంధించిన టబ్బులలో వేయాలని ప్రజలకు టబ్బులను పంపిణీ చేసి, పరిసర ప్రాంతాలను శుభ్రం గా ఉంచుకోవాలని తెలిపారు. కాలనీలో మొక్కలు నాటారు

అనంతరం ప్రజా సమస్యల పరిస్కార వేదిక ద్వారా సుమారు వంద మంది నుండి సమస్యలు పెన్షన్, ఇల్లు, ఆరోగ్యం, కరెంటు తదితర అర్జీలను స్వీకరించారు. వినతులను సంబంధిత అధికారులకు ఇచ్చి పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేసి ప్రజల కోసం ఎప్పటికప్పుడు ఆరోగ్య శాఖ అధికారులతో పర్యవేశిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేసే పనులను ఎప్పటికప్పుడు అధికారులు వివిధ కార్యక్రమల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అధికారులతో కలిసి స్వఛ్ఛ ఆళ్లగడ్డ గా మార్చేందుకు క ృషి చేస్తున్నామని తెలిపారు. 1392 టిడ్కో గ ృహాల్లో చాలామంది ఇల్లు లేక బాడుగకు ఉన్నవాళ్లే ఉన్నారని, లబ్ది పొందిన వారేమో ఎక్కడో ఉండి అసలైన పేదవారికి బాడుగలకు ఇచ్చి హాయిగా ఉన్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడెక్కడి వారో ఇల్లు తీసుకున్నారని, అందులోను పెట్రోల్ బంక్ ఓనర్ కూడా నిరుపేద కింద ఇల్లు తీసుకున్నారన్నారు. త్వరలో లిస్ట్ తీసుకొని పరిశీలిస్థానని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు టిడ్కో గ ృహాల సముదాయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తానని, అలాగే వాటర్ సమస్య లేకుండా చూసుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ కిషోర్, తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, కౌన్సిలర్ హుస్సేన్ భాష మున్సిపల్ మధు తేజ రెడ్డి బాలస్వామి టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి పల్లె శేఖర్ రెడ్డి చింతకుంట జాఫర్ రెడ్డి పడకండ్ల సుధాకర్ రెడ్డి రామక ృషా?రెడ్డి ,ఆల్వాల చరణ్ బీరువాల భాస్కర్ నరసింహులు ,ఆచారి ,జానా సత్యం, రమీజా మున్సిపల్ సిబ్బంది బాలస్వామి జిల్లా టిడిపి కార్యకర్తలు , భూమా అభిమానులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రం గా ఉంచుకోవాలి

**ఎం పి డి ఒ మహబూబ్ ఖాన్**



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 15, పల్లె వెలుగు** గ్రామాలలో ప్రతి ఒక్కరు పరిసరాలను సుభ్రం గా ఉంచుకోవాలని ఆళ్లగడ్డ ఎం పి డి ఒ మహబూబ్ ఖాన్ తెలిపారు. శనివారం ఆళ్లగడ్డ మండలంలోని కోట కందుకూరు గ్రామంలో స్వఛ్ఛ ఆంధ్ర.. స్వఛ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వఛ్ఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలన్నారు. ప్రజలు తడి చెత్త, పొడి చెత్త లను వేరు వేరు డబ్బా లలో వెయ్యాలని, పరిసర్శను శుభ్రం గా ఉంచుకోవాలనిబాయన తెలిపారు. అనంతరం స్వఛ్ఛ ఆంధ్రా స్వఛ్ఛ దివాస్ లో భాగంగా వీధులు, డ్రైయిన్లు, ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల అధికారులు, గ్రామ నాయకులు, సర్పంచ్ లక్ష్మీదేవి, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ కాంప్లెక్స్ క్లోజింగ్ అటెండెన్స్ లాక్ ను ఖండించిన ఉపాధ్యాయ సంఘాలు



**మద్దిపాడు ఫిబ్రవరి 15 పల్లె వెలుగు :** శనివారం నిర్వహించిన క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల క్లోజింగ్ టైం ఐదు గంటలకే ఉన్నప్పటికీ,ఆరు గంటల వరకు అటెండెన్స్ పడకుండా లాక్ చేయడాన్ని ఉపాధ్యాసంఘాలు తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాయి.గ్రామీణ ప్రాంతాల్లో సుదూర ప్రాంతాల్లో హాజరైన ఉపాధ్యాయులు,ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు,బస్సు సౌకర్యం లేనటువంటి ప్రాంతాల్లో దీరకాలిక వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ ఉపాధ్యాయులకి ఇది ఎంతో ఇబ్బంది కలిగించే విషయమనీ,ఉపాధ్యాయులు రాత్రికి ఎప్పుడో గాని ఇంటికి చేరే పరిస్థితి లేదనీ,ఇంతటి కఠిన వైఖరిని ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం,అధికారులు చూపించడం సమంజసం కాదని ఉపాధ్యాయుల సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సమయాన్ని మార్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,పాఠశాల సమయం నాలుగు గంటలకే ముగించాల్సి ఉండగా కాంప్లెక్స్ మీటింగ్ పేరుతో ఐదు గంటల వరకు పెంచడమే కాకుండా,ఆరు గంటల వరకు అటెండెన్స్ పడకుండా చేయడం అమానుషమని,కావున వెంటనే క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల సమయాన్ని నాలుగు గంటల వరకే కుదించి,సమావేశాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్తి రోజు జరిగేలా చర్యలు చేపట్టాలని,ఇలాంటి నిర?యాలను తప్పుపడుతూ,తక్షణమే ఉపాధ్యాయులను ఇబ్బంది పెట్టే అసంబద్ధ నిర?యాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని చింతకుంట్లచెరువుగట్టు శ్రీ మహాగణపతి పరమేశ్వర ఆంజనేయ సమేత శనైశ్చర విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు శనివారం అక్కడికి చేరుకున్న ఆమెకు ఆలయ అర్చకులు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు ఈ సందఠరేగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసే చిత్త ప్రసాదాలు అందజేసి సన్మానం చేశారు 1983 నుంచి 2013వ సంవత్సరం వరకు శ్రీ రాఘవేంద్ర పబ్లిక్ స్కూల్లో చదివిన పూర్వ విద్యార్థుల సహకారంతో ఈ గుడి ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం నిర్మించబడింది వారందరినీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అభినందించారు ఈ కార్యక్రమంలో చింతకుంట జాఫర్ రెడ్డి కౌన్సిలర్ హుస్సేన్ భాష టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత మహెూత్సవాలు



**సిరివెళ్ల పల్లె వెలుగు** 15.2.25. శనివారము అనగా రోడ్డు భద్రత వారోత్సవాల సందఠరేగా నంద్యాల డిపో నుండి. కోటపాడు గ్రామానికి చెందిన%జ%. గోపాల్.%జు.చీూ%.406997 డ్రైవర్ గా మన నంద్యాల రీజినల్ మేనేజర్ గారి నుండి మరియు డిపో మేనేజర్ గారి నుండి అదేవిధంగా ట్రాఫిక్ . %జ. ×%. గారి నుండి మరియు గారి నుండి అవార్డు అందుకున్న ఎంప్లాయిస్ యూనియన్ సభ్యుడు గారికి మరియు వారి శ్రీమతి గారికి డిపో నుండి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఉత్తమ డ్రైవర్ గా అవార్డు తీసుకొని మళ్ళీ ఈ అవార్డు అందుకుంటున్న సందఠరేగా చాలా సంతోషంగా ఉందని వారు తెలిపారు. రహదారి భద్రత నిబంధనలను ప్రజలు, యువత వాహన చోదకులు ప్రతి ఒక్కరూ పాటించి రహదారి మరణాలను తగ్గించి ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ చేసేటప్పుడు తమ కుటుంబ సభ్యులను ద ృష్టిలో పెట్టుకొని తమ విలువైన ప్రాణాలను కాపాడుకుంటూ బాధ్యత గల పౌరుడిగా మెలగాలని వారు తెలిపారు.

## కొత్తూరు సుబ్బరాయినిలో టెంకాయల అంగడి పూలు, గాజుల అంగళ్ల వేలం 20. 96 లక్షల రాబడి..



**నంద్యాల జిల్లా :- పాణ్యం ప్రతినిధి :- ఎస్. కొత్తూరు గ్రామం :-ఫిబ్రవరి- 16 పల్లె వెలుగు** ప్రముఖ శైవ క్షేత్రం పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు శుక్రవారం నిర్వహించిన వేలంముల వల్ల 20 లక్షల 96 వేల 500 రూపాయలు రాబడి వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎం. రామక ృష? తెలిపారు. దేవస్థానమునందు భక్తుల సౌకర్యార్థం 1. సంవత్సరం కాలమునకు టెంకాయల అంగడి పూలు గాజులు, పటముల అంగళ్ళు ఏర్పాటు చేసుకొనుటకు నిర్వహించిన బహిరంగ వేలము లో టెంకాయల అంగడి 15 లక్షల 50 వేల రూపాయలకు రుద్రవరం మండలం నర్సాపురం నివాసి ఏ. సుబ్రహ్మణ్యం, పూల అంగడి నందివర్గం నివాసి యు సుధీర్ కుమార్ 4 లక్షల 77 వేలకు, గాజులు పటముల అంగడి, కొత్తూరు నివాసి ఏ సుధీశ్వర్ రెడ్డి 69 వేల 500 హెచ్చు పాట పాడి దక్కించుకోన్నారు. ఈ వేళముల వల్ల గత సంవత్సరం కన్నా 1. లక్ష 37 వేల 500 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ వేలము ఆళ్లగడ్డ గ్రూపు దేవస్థానం ఈవో నరసయ్య పర్యవేక్షణలో నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలటరీ సుబ్బారెడ్డి, బీరం శివరామిరెడ్డి, బాణ శ్రీనివాసరెడ్డి వేలం పాఠశాలలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవగిరి పట్నం లో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 15పల్లె వెలుగు** ఈరోజు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందఠరేగా ములుగు జిల్లా దేవగిరి పట్నం గ్రామం సేవాఘడ్ తండా యందు శ్రీ బాల బ్రాహ్మచారి కిషన్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా బోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న . ఈ మహా బోగ్ బండారో కార్యక్రమంలో ప్రముఖులు, మేధావులు, కుల పెద్దలు, కుల యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు, వివిధ గ్రామస్తులు,పాల్గొన్నారు..

## స్వర్ణఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.

**హాజరైన పీడి,ఎంపీడీఓ ఎంఆర్ఓ ఇతర అధికారులు**



**శిరివెళ్ల. పల్లె వెలుగు** మండల కేంద్రంలోని శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ అశ్విని కుమార్ ఆధ్వర్యంలో స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ముమ్మరంగా నిర్వహించారు. డ్వామా పిడి, ఎంపీడీఓ సి శివమల్లేశ్వరప్ప, తాసిల్దార్ పుష్పకుమారి, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాస శర్మ సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రముఖులు హాజరు అయ్యారు. శిరివెళ్ల గ్రామపంచాయతీ నుండి ప్రధాన రహదారిపై భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో మానవహారం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం ఉద్దేశం గురించి వివరించారు.ప్రధాన రహదారికి ఇరువైపులా చెత్తాచెదారాన్ని తొలగిస్తూ నివాస ప్రాంత ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి తెలియజేశారు. తమ తమ కుటుంబ నివాసాల నుండి స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని అవలంబించి పరిసరాలను రహదారులను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం స్వఛ్ఛ ఆంధ్ర స్వఛ్ఛ దివస్ కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రజలు సైతం భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతకు నాంది పలకాలని ఈవో అశ్విని కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపిఎం రాజశేఖర్ రెడ్డి ఉపాధి హామీ ఏపీవో రామసుబ్బయ్య సచివాలయ ఉద్యోగులు, గ్రామపంచాయతీ అధికారులు,సిబ్బంది మరియు పార్టీలకు అతీతంగా ప్రముఖులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డోన్ ఫారెస్ట్ కార్యాలయంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం



**పల్లె వెలుగు ఫిబ్రవరి 15** నంద్యాల జిల్లా డోన్ పట్టణం లో ఫారెస్ట్ కార్యాలయం నందు స్వఛ్ఛ భారత్ స్వఛ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని డోన్ ఫారెస్ట్ కార్యాలయం లో నిర్వహించారు. అధికారుల ఆదేశాల మేరకు డోన్ ఫారెస్ట్ రేంజర్ పి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డోన్ డిఆర్ఓ రవీంద్ర నాయక్ తన కార్యాలయం ఆవరణంలో పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వఛ్ఛభారత్ స్వఛ్ఛ ఆంధ్రప్రదేశ్ అని తన స్టాప్ తో ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మరియు తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని డోన్ ఫారెస్ట్ రేంజర్ పి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ పి ప్రవీణ్ కుమార్ డిఆర్ఓ రవీంద్ర నాయక్ ఎఫ్బి ఓ భారతి మరియు స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## 3,4 మరియు 5 తరగతులను కొనసాగించడి

**-పూర్వ విద్యార్థుల సేవాసమితి**



**కొత్తపల్లి : పల్లె వెలుగు** మండలంలోని గోకవరం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 3,4 మరియు 5 తరగతులను కొనసాగించాలని పూర్వ విద్యార్థుల సేవా సమితి సభ్యులు వినతి పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి - 2 ఇనాయతుల్లా ఇవ్వడం జరిగింది ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ పిల్లలు నమోదు సంఖ్య లేదని కారణం చేత మా పాఠశాలను ఫౌండేషన్ స్కూల్ అని,1 మరియు 2 తరగతులు మాత్రమే నిర్వహించాలని ఉన్నతాధికారులు నిర?యించారు. ప్రస్తుతం మా గ్రామంలోని 3,4 మరియు5 తరగతుల విద్యార్థులను మా గ్రామ మజరా గ్రామం అయినా ఎం. లింగాపురం గ్రామంలోని మోడల్ ప్రైమరీ స్కూల్లో విలీనం చేయాలని నిర?యించారు మా గ్రామం గోకవరం నుండి ఎం. లింగాపురం గ్రామంలోని పాఠశాల 2 కి,మి దూరంలో కలదు. మా గ్రామంలోని 3,4 మరియు 5 తరగతుల విద్యార్థులు వెళ్లి రావడానికి మరియు భక్తకన్నప్ప గురుకులం చెంచు బాలుర ఆవాసం విద్యార్థులకు కూడా వెళ్లి రావడానికి ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి ఏర్పడినటువంటి అవకాశాలు ఉన్నాయి. కావున తమరు మా గ్రామం లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు 1 వ తరగతి నుండి 5వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవడానికి అవకాశాన్ని బేసిక్ ప్రైమరీ స్కూల్లో ఏర్పాటు చేసి మాకు న్యాయం చేయగలరని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎం రామక ృష?, ప్రధాన కార్యదర్శి జి .వెంకటరమణ, ట్రెజరర్ టి.సోమేశ్వరయ్య ఎస్ ఎమ్ సి చైర్మన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రమణాచారి ఉపాధ్యాయులు జె వెంకటస్వామి గారు, వెంకటాద్రి గారు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా నాగేల్ల నాగరాజు గారి కూతురు వివాహం



**శిరివెళ్ల :** మండల కేంద్రంలోని ప్రముఖ వ్యాపారవేత్త వైసీపీ నాయకులు నాగేల్ల నాగరాజు గారి కూతురు జయశ్రీ శివ కుమార్ ల వివాహం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కరా?టక తదితర ఇతర రాష్ట్రాల నుండి అతిధులు బంధువులు శ్రేయోభిలాషులు మిత్రులు, పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో వివాహ వేదిక కిక్కిరిసిపోయింది. పార్టీలకు అతీతంగా టిడిపి వైసిపి జనసేన బిజెపి తదితర పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు సైతం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేదికలో కళాకారుల న ృత్య ప్రదర్శనలు డిజె సాంగ్ డాన్సులు పాటలతో వివాహ వేదికకు హాజరైన వారిని మైమరిపించారు. ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల భిజేంద్రా రెడ్డి మరియు జిల్లా తాలూకా మండల వైసీపీ నేతలు హాజరయ్యారు. ఆత్మీయ బంధుమిత్రులతో పాటు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై జయశ్రీ శివకుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించారు తమ కూతురు వివాహానికి హాజరైన ప్రతి ఒక్కరికి సుమారు 30 వంటకాలతో నాగేళ్ళ నాగరాజు దంపతులు ఆతిథ్యం కల్పించి వడ్డించారు. ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాయక్ దిల్షాద్ ముజఫర్ హుస్సేన్ జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు బసాపురం అబ్దుల్ సలాం మండల వైసీపీ కన్వీనర్ ఇందూరి ప్రతాప్ రెడ్డి మాజీ జెడ్పిటిసి నాయక్ నజీర్ ముడి మేళ నాగ కుమార్ రాజ్, సుబ్బ సత్యనారాయణ, సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు పార్టీలకతీతంగా పాల్గొని నూతన వధూవరులపై అక్షింతలు చల్లి ఆశీర్వదించారు వివాహానికి హాజరైన ప్రతి ఒక్క అతిధులకు నాగెళ్ళ నాగరాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం పలికి ఆతిథ్యం కల్పించి అభిమానాన్ని ఆప్యాయతను చాటుకున్నారు

## మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కలెక్టర్ రాజకుమారికి ఆహ్వానం



**మహానంది ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** - మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాను ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.అనంతరం కలెక్టర్ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆరా తీశారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని ఈవోకు సూచించారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎం అండ్ హెచ్ ఓ

## జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు

**ములుగు జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 15 పల్లె వెలుగు** మినీ -మేడారం జాతరలోని టి. టి .డి. కళ్యాణ మండపంలో, ఏర్పాటుచేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సందర్శించి ,వైద్య శిబిరానికి వస్తున్న రోగుల వివరాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈరోజు తేనెటీగలు కుట్టిన వారికి తలకు దెబ్బలు, తగిలిన వారికి , బిపి తక్కువగా ఉన్న వ్యక్తులకు, వాంతులు విరోచనాలు కలిగినవారికి మరియు ఇతరులకు మొత్తంగా సాయంత్రం ఐదు గంటల వరకు, ఈరోజు 110 మంది కి వైద్యం అందించామని డి. ఎం. అండ్ హెచ్ .ఓ .కు వైద్య సిబ్బంది తెలిపారు. మినీ జాతరల మేడారంలో ఈగలు అభివ ృద్ధి చెందకుండా చికెన్ మటన్ షాపుల వ్యర్థాలను ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం అందజేసి ఈగల అభివ ృద్ధి నీ నిరోధించడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య సిబ్బంది మటన్ చికెన్ షాప్ లో యజమానులకు అవగాహన కల్పిస్తున్నారని తెలి పారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాలరావు ,నిలువ ఉన్న మందుల వివరా లను అడిగి తెలుసుకునీ, ఎమర్జె న్సీ మందులను అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. మేడారం జాతరకు వస్తున్న భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి తెలుపుతూ, ఆర్టీసీ బస్టాండు, జంపన్న వాగు వద్ద ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను కూడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సందర్శించినారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ చంద్రకాంత్ డాక్టర్ యమునా,డిపి ఏమో సంజీవరావు, దుర్గారావు వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఫార్మసిస్ట్ కిరణ్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# వెలుగోడు లో 286వ సేవాలాల్ జయంతి..

## బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్..

**వెలుగోడు ఫిబ్రవరి 15పల్లె వెలుగు**

వెలుగోడు మండలం జమ్మి నగర్ తాండ లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు 286వ సేవాలాల్ జయంతి ని పురస్కరించుకుని స్థానిక సేవాలాల్ మరియు మారెమ్మ దేవతల దేవాలయంలో స్థానిక బంజారాలు అందరూ కలిసి సేవాలాల్ జయంతిని చాలా ఘనంగా నిర్వహించారు సేవాలాల్ బర్త్ డే కేక్ ను కట్ చేసి మహా భోగ్ కార్యక్రమం చేశారు అనంతరం సాంస్క ృతిక న ృత్యాలతో ఆనందోత్సవాలతో పిల్లలు పెద్దలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక బంజారా నాయకులు కొల్య నగేష్ నాయక్ బద్దే నాయక్ వెలుగోడు మండల వైస్ ఎంపీపీ కొడావత్ శంకర్ నాయక్ మరియు టీడీపీ యువ నాయకులు డి నాగరాజు నాయక్ ఖుషి నాయక్ నీలా నాయక్ చిన్ను నాయక్ మంగే నాయక్ పి శంకర్ నాయక్ లక్ష్మానాయక్ శ్రీను నాయక్ పి రవి నాయక్ మరియు స్థానిక శివ స్వాములు అందరూ పాల్గొన్నారు



# అన్ని శాఖల అధికారులతో కులంకుశంగా మాట్లాడిన అనంతరమే జాతర ఏర్పాట్లు పూర్తి చేశాం.






## జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో : ఫిబ్రవరి 15 పల్లె వెలుగు**

జిల్లాలోని మేడారం, ఐలాపూర్, కొండాయి, మల్యాల గ్రామాల్లో జరుగుతున్న మినీ మేడారం జాతరను జిల్లా అధికారుల సమన్వయంతో విజయవంతం చేశామని, రానున్న మేడారం మహా జాతరకు ఇదే తరహాలో ఏర్పాట్లు చేసి భక్తులకు ఇబ్బందులు కలగ కుండా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ఎస్.ఎస్. తాడువాయి మండలం మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. దర్శించుకోగా ఆలయ పూజార్లు గిరిజన సంప్రదాయ పద్ధతిలో కలెక్టర్ ఆహ్వానం పలికి గద్దెల ప్రాంతంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐటిడిఏ అతిథి గ ృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మినీ మేడారం జాతర ను పురస్కరించుకొని ఇప్పటివరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని, మినీ మేడారం జరిగే ప్రదేశాలలో మూడు లక్షలకు పైగా మంది భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకున్నారని తెలిపారు. మినీ మేడారం జాతర సందర్భంగా వచ్చే భక్తులతో పాటు ప్రతి శనివారం, ఆదివారం రోజులలో భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, రానున్న ఆదివారాన్ని ద ృష్టిలో ఉంచుకొని అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలుగకుండా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయడంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు, సాయంకాలం 6:00 నుండి రాత్రి 9:00 వరకు అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వాళ్ళని దర్శించుకుంటున్నారని వివరించారు. మినీ మేడారం జరిగే గ్రామాలలో సైతం భక్తులకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో మేడారం ఈవో రాజేందర్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి ఎం.డి. రఫీక్, డిడబ్ల్యూఓ శిరీష, ఐటి డి ఏ ఎస్ ఓ రాజ్ కుమార్, తహసీల్దార్లు జగదీశ్వర్, రవీందర్, స ృజన్ కుమార్, పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య

## నంద్యాల మండలం వ్యవసాయ అధికారి ఇ. ప్రసాదరావు.



**నంద్యాల జిల్లా బ్యూరో :-ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** శనివారం అనగా వ తేదీన మండల వ్యవసాయ అధికారి నంద్యాల వారు ఇ. ప్రసాద రావు పాండురంగపురం, చాపిరేవుల మరియు పుసులూరు రైతు సేవ కేంద్రాల యందు సమావేశాలకు వ్యవసాయ అధికారి నంద్యాల వారు హాజరై మాట్లాడుతూ, రైతుకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి అనగా భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అనీ ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బ ృహత్తర కార్యక్రమం అని తెలియచేసారు.

**ప్రభుత్వ పథకాలు, అనగా** 1.పీఎం కిసాన్ చెల్లింపులు 2.పంటల భీమా 3.పంట రుణాలపై వడ్డీ రాయితీ 4.రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, 5.రాయితీ పై సూక్ష్మ పోషకాలు, 6.సూక్ష్మసేద్యం పై రాయితీ, 7.పంట రుణాలు 8.పెట్టుబడి సాయం...... తదితర పథకాలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుంది. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తించడంలో తోడ్పడి, వారికి ప్రభుత్వం నుండి వచ్చు వివిధ సబ్సిడీలు, పంటల బీమా వంటి ప్రయోజనాలు పొందేలా చేస్తుంది. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. అదేవిధంగా నీటిపారుదల, తెగుళ్ళ నియంత్రణ, వాతావరణ సూచనలు వంటి ఇతర సేవలు అందుకోవడానికి తోడ్పడుతుంది అని తెలియచేసారు. ఈ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య పొందడానికి మీ గ్రామాల యందలిరైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి క్రింద తెలుపబడిన డాక్యుమెంట్స్ సమర్పించి రైతు గుర్తింపు సంఖ్య పొందవచ్చు అని తెలియచేసారు.

**కావాల్సిన డాక్యుమెంట్స్:-** 1.ఆధార్ నెంబర్ 2.ఆధార్ అనుసంధారిక ఫోన్ నెంబర్ 3.భూమి రికార్డులు వివరములు (పట్టాదారు పాస్ బుక్) అదేవిధంగా రైతిలందరూ - పంట మరియు ఈ కేవైసీ ప్రతీ రైతు రైతు చేయించకోవాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి నంద్యాల.

# పోచమ్మ గుడిని తొలగించకండి : ములుగు ప్రజలు

## ములుగు పట్టణ ప్రజలు కలెక్టర్ కు విన్నపం

**ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 15 పల్లె వెలుగు**

ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న పోచమ్మ గుడిని అభివ ృద్ధి పేరిట కూల్చివేయడం తగదని గ్రామ ప్రజలు నేడు శనివారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ దేవతగా వెలిసిన పోచమ్మ తల్లి గుడి ప్రజలకు ఆశీర్వాదం ఇస్తూ అమ్మ దయతో ప్రజలు క్షేమంగా ఉంటున్నారని, అలాంటి గుడిని అదికారులు తొలగిస్తామనడం సబబుకాదన్నారు. పట్టణ కేంద్రంలో ఉన్న ప్రజలు పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో దినదిన అభివ ృద్ధి చెందుతున్నారని అన్నారు. (గ్రామ దేవత) పోచమ్మ తల్లి ఊరికి అంగరక్షకురాలుగా ఉంటు ప్రజల యోగ క్షేమాలు చూసుకొనే గుడిని తొలగిస్తామనడం బాధాకరంగా ఉందన్నారు. గ్రామ దేవత పోచమ్మ తల్లినీ కోలుసుకోవడం గ్రామ ఆచారమని, అలాంటి గుడిని తోలగిస్తే అపచారమవుతుందన్నారు. ఊరు పుట్టినప్పటి నుండి ఉన్న పోచమ్మ గుడిని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుచుకుంటారని గుర్తు చేశారు. గ్రామ శ్రేయస్సు కోరుతూ ప్రజలకు మంచి జరగాలంటే యధావిధిగా పోచమ్మ గుడి అక్కడే ఉండాలని కోరారు. తాత ముత్తాతల నుండి బస్టాండ్ సమీపంలో ఉన్న పోచమ్మ గుడిని కొలుచుకోవడం ఇక్కడి ప్రజల సంస్క ృతి, సాంప్రదాయమన్నారు. అలాంటి ఆచారం ఉన్న సంస్క ృతికి భిన్నంగా గుడిని తొలగిస్తామంటే ఊరుకునేది లేదని ప్రజలు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ తో పాటు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్కకు కూడా కలిసి గుడి తొలగించకూడదని కోరుతామని ప్రజలు తెలిపారు. ప్రభుత్వ అధికారులు పోచమ్మ గుడిని తొలగించే ఆలోచన మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో ప్రజలు తీవ్రస్థాయిలో ఆందోళనకు సిద్ధమవుతామని తెలిపారు.



ఈకార్యక్రమంలో ఎరువ పూర?చందర్, నేరళ్ల శంకర్, రేసోజు శ్రీధర్, డోలి రమేష్, కూన సుదర్శన్, గాదం కుమార్, యాసం రవి కుమార్, ఎలకతుర్తి రాజన్న, శ్రీహరి పాల్గోన్నారు.

# జాతీయ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి ఘనంగా స్వాగతం పలికిన.. ఏపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రమల బాలముని.



**నంద్యాల ప్రతినిధి:- ఫిబ్రవరి 16 పల్లె వెలుగు** జాతీయ కార్యదర్శి%ఘ% అండమాన్ నికోబార్ ఇంచార్జ్. ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రివర్యులు. సత్య కుమార్ యాదవ్. ని. నంద్యాల విచ్చేసిన సందర్భంగా. ఘన స్వాగతం పలికిన. భారతీయ జనతా పార్టీ. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు. ఎర్రమల బాలముని ఘనంగా స్వాగతం పలికి శాలువ పూలమాలతో సత్కరించడం జరిగింది. బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు, ప్రజలు అభిమాను లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి.

## ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: ఏఐకేఎంఎస్ నాయకులు బొమ్మిడ సాంబయ్య

**ములుగు జిల్లా న్యూస్ ఫిబ్రవరి 15 పల్లె వెలుగు**

)ములుగు జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మెడ సాంబయ్య, కుర్రి అయిలయ్య సంయుక్తంగా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటిట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు పద్నాలుగు నెలలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారయిందన్నారు. నిరంకుశపాలకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామిక పాలన అందిస్తామాని మాటలకే పరిమితమైందని అన్నారు. కేసీఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పటే విధంగా కాంగ్రెస్ పాలన చేస్తూన్నారని అన్నారు. రైతు బంధుని తము అధికారంలోకి రాగానే ప్రతి ఎకరానికి 15000 చెల్లిస్తామని ప్రకటించి కేవలం 12 వేల రూపాయలు పరిదితం చేశారన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరు పారదర్శకంగా సాగకుండా స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల ,తదితర ప్రజాప్రతినిధులు కూడా కమిటీని పేదలకు ఇచ్చిన ఇళ్లను ఇంటి స్థలాలను ఫైనల్ చేస్తుందని రేవంత్ సర్కార్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోపే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తారన్నా సర్కార్ ఈ 14 నెలల కాలంలో నిండా 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న సుమారు నాలుగు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి సుమారు 40 లక్షల నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో ఉపాధి హామీ కల్పించాలన్నారు.

ఆరు నెలల కాలం గడవకముందే దేశంలో పేరు కలిగిన మేధావి ప్రొఫెసర్ జి హరగోపాల్, ప్రగశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు సంధ్యతో పాటు వందలాది మంది విప్లవ సంస్థ నాయకులను కార్యకర్తలపై కుట్ర కేసులు మోపుతూనే వస్తున్నదన్నారు. గత ప్రభుత్వాల వలె బూటకపు ఎన్కౌంటర్లు ఇటీవల ములుగు ఎన్కౌంటర్ వరకు కొనసాగుతూనే ఉన్నాయని జీవించే హక్కులు కాల రాస్తుందని, ఈ నియంత ృత్వ ఫాసిస్టు విధానానికి స్వస్తి చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలి సంఘం నాయకులు ఈశ్వర్ అక్క రమ,సుధాకర్ రెడ్డి,శ్రీకాంత్,చిరంజీవి,దాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లుండి సామాజిక సేవా కార్యక్రమాలకు

## కేటీఆర్ పిలుపు




బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు జన్మదినం సందర్భగా ఎల్లుండి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 17న కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు.

ఈనెల 17వ తేదీన పార్టీ శ్రేణులు ఎవరికి తోచిన విధంగా వారు ఇతరులకు సహాయపడేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రక్తదాన శిబిరాలు, పండ్ల పంపిణీ, అన్నదానం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com